నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం 28 జులై 2024 పేజీలు 8
గుంటూరు పల్నాడు

# కుదిరిన ఫార్ములా..!

కూటమి నేతల మధ్య నామినేటెడ్ పోస్టుల పంపిణీకి ఫార్ములాను ఇటీవల ప్రతిపాదించారు. ఈ ఫార్ములాను తెదేపా, జనసేన, బిజెపి నేతలు సూత్రప్రాయంగా అంగీకరించినట్లు తెలిసింది. దీని ప్రకారం తేదేపా ఎమ్మెల్యేలు ఉన్నచోట 60 శాతం నామినేటెడ్ పోస్టులు ఆ పార్టీ నేతలకే కేటాయిస్తారు. 30% నామినేటెడ్ పోస్టులు జనసేన నేతలకు, 10 శాతం బిజెపి నేతలకు కేటాయిస్తారు. ఇదే ఫార్ములా జనసేన, బిజెపి ఎమ్మెల్యేలు ఉన్నచోట వర్తిస్తుంది. ఈ ఫార్ములాను మూడు పార్టీలు తమ కేడర్ కు తెలియపరిచారు. దీంతో నామినేటెడ్ పోస్టులు ఆశిస్తున్న ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలను కలిసి నామినేటెడ్ పదవులకు తమ పేరు ప్రతిపాదించాలని కోరుతున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బాగా పనిచేసిన నాయకులు, కార్యకర్తలను, వైసిపి ఐదేళ్ల పాలనలో ఇబ్బందులు పడ్డ నాయకులను గుర్తించి నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలని పార్టీ అధిష్టానం ఇప్పటికే ఎమ్మెల్యేలను ఆదేశించింది. ఫార్ములా లైన్ లోకి రావడంతో ఇక నామినేటెడ్ పోస్టర్ భర్తీనే మిగిలింది.......



## • నామినేటెడ్ పోస్టుల భర్తీకి కసరత్తు • మూడు పార్టీల మధ్య కుదిరిన ఒప్పందం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం కొలువు తీరినప్పటికీ.. నామినేటెడ్ పోస్టుల భర్తీకి సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఏపీలో కూటమి సర్కారు కొలువు తీరి నెలన్నర కావొస్తోంది. ఐదేళ్లుగా అధికారానికి దూరంగా ఉండటం ఒక ఎత్తు.. జగన్ ప్రభుత్వంలో ఎదుర్కొన్నే ఇబ్బందులు మరో ఎత్తు. గతంలో ఎప్పుడూ ఎదురుకాని ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాల్సి వచ్చింది. అన్నింటిని పంటి బిగువునా భరిస్తూ.. తమ ప్రభుత్వం కొలువు తీరుతుందని.. మంచి రోజులు వస్తాయన్నఆశతో ఎదురుచూశారు తెలుగు తమ్ముళ్లు. అదే సమయంలో పవన్ కల్యాణ్ ను నమ్ముకొని జనసేనలో ప్రయాణిస్తున్న వారి పరిస్థితి కూడా ఇంతే. పార్టీ పెట్టి పదేళ్లు అయినప్పటికీ ఎలాంటి పవర్ చేతికి రాకపోవటం.. పవన్ ను నమ్ముకొని ప్రయాణిస్తున్న వారు సైతం తమకు మంచి రోజులు వస్తాయన్న కొండంత ఆశతో ఎదురుచూసిన పరిస్థితి ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం కొలువు తీరినప్పటికీ.. నామినేటెడ్ పోస్టుల భర్తీకి సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కొన్ని పదవుల్ని భర్తీ చేసినప్పటికీ.. పూర్తి చేయాల్సినవి చాలానే ఉన్నాయి. ఇలాంటి వేళ.. ఎలాంటి ఫార్ములాను అమలు చేయాలన్న దానిపై కూటమి మిత్రుల మధ్య చర్చ కొలిక్కి రాలేదు. తాజాగా ఆ లోటు తీరింది. టీడీపీ కూటమి సర్కారులో భాగస్వామ్యులైన జనసేన.. బీజేపీలకు నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలో ఎలాంటి ఫార్ములాను అమలు చేయాలన్న దానిపై అంతా ఒక నిర్ణయానికి వచ్చేశారు.దీని ప్రకారం నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలో కుదిరిన ఒప్పందాన్ని ఫాలో కావాలని డిసైడ్ అయ్యారు. టీడీపీ ఎమ్మెల్యేలు ఉన్న చోట 60 శాతం నామినేటెడ్ పోస్టులు ఆ పార్టీ కార్యకర్తలకు

మిగతా 3లో..

# వైద్యం వికటించిందా..! ప్రాణాలు గోవిందా..!!

## కొంతమంది ఆర్ఎంపీల నిర్వాకం కనిపించని పరిష్కార మార్గాలు



**గుంటూరు మెడికల్, మేజర్ న్యూస్:** జిల్లాలో కొంతమంది ఆర్ఎంపిలు.ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇది రోగులకు ప్రాణ సంకటంగా మారింది. దీంతో అనేక మంచి రోజులు తీవ్ర ఇబ్బందులు. పడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా కొంతమంది అనుభవం లేని ఆర్ఎంపీ డాక్టర్ల నిర్వాకం చేస్తున్న నిర్వాహకాన్ని. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పట్టించుకోవటం లేదని విమర్శలు వస్తున్నాయి. అనేక చోట్ల ఆర్.ఎం.పి క్లినికల్ కు వైద్యశాఖ అనుమతులు లేవని తెలుస్తోంది. దీంతోపాటు అనుమతి లేదు అనేక రక్త పరీక్షా కేంద్రాలు కూడా. కుప్పలు కుప్పలుగా ఆవిర్భవిస్తున్నాయి. దీంతో అనేకమంది ఆర్ఎంపీలు అనుభవం లేకపోయినా ప్రజల అమాయకత్వాన్ని, ఆటరాగా చేసుకుని రోగుల జేబులు ఖాళీ చేస్తున్నారు. ఎట్లా పడితే అట్లా విచ్చలవిడిగా వైద్యం చేస్తూ అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. కొంతమంది ఆర్ఎంపి వైద్యులు తమ పరిధిని దాటి వైద్యం చేస్తూ అనేకమంది ప్రజలను మోసం చేస్తున్నారు. ఆర్ఎంపీ డాక్టర్లు ఇలా అనుభవం లేని వైద్యం చేయటం వల్ల తలుచు కొంతమంది రోగులు ప్రాణాలు కోల్పోతున్నారు. అనేక చోట్ల ఆర్ఎంపీ డాక్టర్లు.

మిగతా 3లో..

## నిండుకుండ లాగా మారిన ప్రాజెక్ట్



### మరో రెండు రోజుల్లో సాగర్ కు చేరనున్న వరద నీరు

### జర జరా సాగుతున్న సాగు

కృష్ణా నదికి ఎగువన కురిసిన భారీ వర్షాల వల్ల కృష్ణమ్మ వరద నీటితో పరవళ్ళు తొక్కుతోంది. ఇప్పటికే కృష్ణా నదికి ఎగువన కర్ణాటకలో ఉన్న ఆల్మట్టి డ్యాంతోపాటు ఆంధ్ర పరిధిలో ఉన్న పలు ప్రాజెక్టు నిండుకుండలా తోణి కిసలాడుతున్నాయి. శనివారం పెద్ద ఎత్తున వరద నీరు శ్రీశైలం డ్యాంకు రావడంతో మరో రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉంది. ఆ తరువాత నాగార్జునసాగర్ లోకి నీరు విడుదల చేసే అవకాశం ఉంది. డ్యాముల్లో నీరు చేరి నిండుకుండలా తోణి. సలాడటంతో సాగర్ ఆయకట్టు, కృష్ణ డెల్టాను పెద్ద ఎత్తున రైతులు పంటల సాగు చేపట్టారు....

మిగతా 3లో..

## హాస్టళ్లో సమస్యలను పరిష్కరించండి: ఏఐఎస్ఎఫ్



**తెనాలి టౌన్ న్యూస్:** సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించా లని, తెనాలి డివిజన్ ఏఐఎస్ఎఫ్ నాయ కులు, డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని బీసీ విద్యార్థుల వసతి గృహాలను సందర్శించి అక్కడి సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ ,సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఉండే విద్యార్థుల, సమస్యలను పరిష్కరించకపోతే ,జిల్లా వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని, ఏఐఎస్ఎఫ్ తెనాలి అధ్యక్షుడు వెంకటేష్, కార్యదర్శి కిరణ్ , ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధిని మరిచిన వైసీపీ నేతలు

### గుంటూరు తూర్పు ఎమ్మెల్యే - గళ్ళా మాధవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీ నేతలు యథేచ్ఛగా దోపిడీకి పాల్పడి అభివృద్ధిని నిర్లక్ష్యం చేసారని, టీడీపీ కార్పొరేటర్లు గెలిచిన కక్షగట్టి పనులు చేయలేదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవీ ఆగ్రహం వ్యక్తం చేసారు. శనివారం 35వ దివిజన్ లోని కృష్ణానగర్ 1వ లైన్ నుండి (మెయిన్ రోడ్డు) నుండి 1వ అడ్డరోడ్డు వరకు 15 లక్షల రూపాయల అంచనాలతో సిసి రోడ్డు నుండి నిర్మాణానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ... గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ప్రధాన ప్రాంతాల్లో ఒక్కటయ్యిన కృష్ణానగర్ లో కనీస మౌలిక సదుపాయాలయిన సిసి రోడ్లు కూడా నిర్మించకుండా వైసీపీ నేతలు కక్షగట్టారని, ఎన్నో ఏళ్లుగా బిటి రోడ్డుగా ఉన్న రోడ్డు ధ్వంసమయి గుంతలమయంగా ఉన్న కూడా కనీస ప్యాచీవర్కులు చేయకుండా ఉన్నారంటే వీళ్ళ మానసిక పరిస్థితి ఏమిటో ప్రజలు గ్రహించే వారిని ఇంటికి పరిమితం చేసారని, ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కక్షలకు తావు లేదని, నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తానని, అభివృద్ధి, సంక్షేమమే తమ లక్ష్యమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని సమస్యలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దుతానని గళ్ళా మాధవి హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఈరంటి వర ప్రసాద్, కోవెలమూడి రవీంద్ర, చెరుకూరి తిరుపతి రావు, వనమా నరేంద్ర,జెట్టిబాబు,బి.సాంబయ్య మరియు మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టీడీ వ్యాక్సినేషన్.



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్:** మంగళగిరి వీవర్స్ కాలనీ ఎంటీఎంసీ హైస్కూల్లో స్థానిక గణపతి నగర్లోని ఇందిరానగర్ యూపీహెచ్సీ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు టీడీ వ్యాక్సినేషన్ కార్యక్రమం జరిగింది. హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డాక్టర్ అనూష మాట్లాడుతూ డిఎంహెచ్వో విజయలక్ష్మి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సుబ్బరాజు ఆదేశాల మేరకు వ్యాక్సినేషన్ కార్యక్రమం జరుగుతుందన్నారు. 10, 16 సంవత్సరాల పిల్లలకు మాత్రమే టీడీ వాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పిల్లలకు టెటానస్, డిఫ్తీరియా వ్యాధులు సోకుతాయన్నారు. పిల్లలకు టెటానస్, డిఫ్తీరియా వ్యాధులు సోకకుండా ఉండటానికి ముందు జాగ్రత్తగా ప్రభుత్వం టీడీ వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపడుతుందన్నారు. పిల్లలు ఆటలాడుకునేటప్పుడు తగిలే గాయాల ద్వారా టెటానస్ బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశించి ఇన్ఫెక్షన్ కు గురవుతారన్నారు. డిఫ్తీరియా వ్యాధి ఒకరి నుండి మరొకరికి సోకుతుందన్నారు. ఈ వ్యాధులు రాకుండా ఉంటానికి పిల్లలకు తల్లిదండ్రులు టీడీ వ్యాక్సినేషన్ తప్పకుండా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెంటర్ సూపర్వైజర్ వెలగపూడి జయలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ చెప్పే శుద్ధపూస మాటలు రాష్ట్ర ప్రజలు నమ్మరు..

## మాజీ మంత్రి టీడీపీ నేత డొక్కా....



**తుళ్లూరు మేజర్ న్యూస్.** మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చెప్పే శు ద్ధ పూస మాటలు వినే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నేత మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాద్ విమర్శించారు. శనివారం రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం వెంకట పాలెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధికి ఆయన ఆనవాయితీగా వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించడమే కాకుండా అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటారు. దానిలో భాగంగా ఏర్పాటు అయిన విలేకరుల సమావేశంలో డొక్కా మాణిక్యవర ప్రసాద్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి రెండున్నర గంటల పాటు సొంత మీడియాతో అసత్యాలు వెల్లావేశారని అన్నారు. భారత రాజ్యాంగం, అసెంబ్లీ ,వ్యవస్థల పట్ల మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి గౌరవం లేదన్నారు .ఢిల్లీ వెళ్లి రాష్ట్రం పరువు తీశారని విమర్శించారు. నిరంతరం మోసపు మాటలు చెబితే వినే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని అందుకే జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తగిన గుణపాఠం జరిగిందని అన్నారు. తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని రాజ్యాంగ వ్యవస్థలను గౌరవించకుండా ప్రజా తీర్పును గౌరవించకుండా తన ఇష్టం వచ్చిన రీతిలో అబద్ధాలు చెప్పి రాష్ట్ర ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారని జగన్ రెడ్డి నిజస్వరూపం ప్రజలకు తెలిసిందని అన్నారు. జగన్ ప్యాలెస్ కల్కి సినిమాలో కాంప్లెక్స్ లాంటిదని అక్కడ కమాండర్ సజ్జల రామకృష్ణారెడ్డి అని అన్నారు అసలు బాస్ ఎవరో తెలియదని ఇప్పటికైనా ప్రజాక్షేత్రంలో ప్రజల కష్టాలు సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించి పోరాటం చేయాలి తప్ప ఒక ప్యాలెస్ లో కూర్చుని ప్రజల మనసును గెలవడం అసాధ్యం అన్నారు. ప్రజా వ్యవస్థల పట్ల జగన్మోహన్ రెడ్డికి నమ్మకం లేదన్నారు నేను కూడా కొన్నాళ్లు ఆ పార్టీలో పని చేసిన దుర్మార్గుడునని ప్రజల కోసం పరిసరిపించే నాయకుడిగా ముఖ్యమంత్రిని కలవాలనుకున్న కానీ కమాండర్ సజ్జల రామకృష్ణారెడ్డి కలవనీయుడని ఇకనైనా ప్రజాక్షేత్రంలో ప్రజల పక్షాన నిలబడాలని జగన్మోహన్ రెడ్డికి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో భోగినేని అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల సక్రమ నిర్వహణతోనే రాష్ట్రాభివృద్ధి.: కేసన శంకరరావు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** పోలీసు శాఖ వారి శాంతిభద్రతల సక్రమ నిర్వహణ తోనే రాష్ట్రాభివృద్ధి జరుగుటకు దోహదమని, ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. శనివారం గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠిని మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎక్కడా మాఫియా గ్యాంగుల, రౌడీల, గుండాల, దౌర్జన్యాలను నిర్దాక్షిణ్యంగా అణచివేయాలని కోరారు. అవినీతి- అక్రమాలకు తావు లేకుండా, గంజాయి- డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల వినియోగంపై ఉక్కు పాదం మోపాలన్నారు. హత్యలు- అత్యాచారాలు వంటి, అన్ని హింసాత్మక ఘటనలకు మూలమైన మత్తు పదార్థాల వినియోగం నుండి యువతను రక్షించి, సన్మార్గంలో నడిపించేందుకు పోలీసు శాఖ కృషి చేయాలన్నారు. మహిళలు, పిల్లలు, వృద్ధుల సంరక్షణకు పెద్దపీట వేసేలా, అరాచకాలకు అన్యాయాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలపై జరుగుతున్న హింసాత్మక ఘటనలను అడ్డుకొని, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాల్సిందిగా కేసన కోరారు. ఈ సందర్భంగా త్రిపాఠి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ బాధ్యత పోలీసు శాఖ దేనిని, వాటికి విఘాతం కలిగించే శక్తులను, డ్రగ్స్ మాఫియాలను నిర్దాక్షిణ్యంగా అణచివేస్తామని, అన్ని రంగాలలో రాష్ట్రం అభివృద్ధి చెందేలా,అన్ని రకాల రాచకాలకు అడ్డుకట్ట వేసి, ప్రజలందరి మన్ననలను పొందేందుకు కృషి చేస్తామన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, శాసన స్వాములు తదితర సంఘ నాయకులు వారిని అభినందిస్తూ, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

## ప్రముఖ వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలి



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్** ..ప్రకృతి రమణీయతకు పట్టు గొమ్మ స్వచ్ఛ వాయువుకు అచ్చమైనటువంటి దుగ్గిరాల గ్రామ. సీమలో చదువుల తల్లికి నిలియమై చదువులకు స్వర్గధామమై అడుగుపెట్టిన వెంటనే ప్రాణభిక్ష పెట్టి వారిని సరస్వతి పుత్రులుగా మార్చేటటువంటి విశాలమైన జిల్లా పరిషత్ బాలికల పాఠశాల లో శనివారం భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం, సర్వేపల్లి రాధాకృష్ణ ,స్వామి వివేకానంద విగ్రహాలను ఆవిష్కరించారు. బాలికోన్నత పాఠశాలలో దాత, శ్రేయోభిలాషులు, గ్రామాభివృ. ద్ధే ధ్యేయంగా ముందుకు సాగే సేవా తత్పరులు గ్రామానికి చెందిన చుండూరు భాస్కరరావు అబ్దుల్ కలాం సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహాలను బహుకరించారు. బాలికోన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయురాలుగా ఆంగ్లంను బోధిస్తున్న కారంపూడి పద్మావతి బాలికోన్నత పాఠశాలలో స్వామి వివేకానంద విగ్రహాన్ని బహుకరించి, పలువురుకు ఆదర్శంగా నిలిచారు. ముందుగా చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి స్వామి వివేకానంద, ఏపీజే అబ్దుల్ కలాం, సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహాలను ఆవిష్కరించి పూలమా ల లు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. శోభాదేవి అధ్యక్షత వహించగా మండల విద్యా వనరుల అధికారి కా జా లక్ష్మీనారాయణ, మత్తే ఏడుకొండలు, చుండూరు భాస్కరరావు హాజరు కాగా వక్తలు మాట్లాడుతూ అబ్దుల్ కలాం ,సర్వేపల్లి రాధాకృష్ణ స్వామి వివేకానంద చేసిన సేవలను విద్యార్థులు గుర్తించి ఆ దిశగా ముందుకు సాగాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు ఎం .ఏడుకొండలు మాట్లాడుతూ పాఠశాల లోని ఉపాధ్యాయుల సమిష్టి కృషి వలనే. గత రెండేళ్లుగా మండలంలో ఉత్తీర్ణత శాతం లో ప్రథమ స్థానం సాధించడం జరిగిందన్నారు. అదే స్ఫూర్తితో కృషి చేస్తే జిల్లా స్థాయిలో దుగ్గిరాల మండలం ప్రథమ స్థానం సాధించగలదనే. ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. . అతిథులను శాలువాలతో. విద్యార్థు ను చప్పట్లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం. ఏ రెహమాన్, ఉపాధ్యాయులు శివకుమారి ,శోభారాణి ,కామాక్షి ,కోటేశ్వరి, శ్యామ్, పుష్పవల్లి అరుణ, శివ, పార్వతి ,నాగలక్ష్మి నాగేంద్రమణి, గీతాలక్ష్మీ సునీత ఉషారాణి, చక్రవర్తి, లక్ష్మి , రత్న జ్యోతి, సతీష్. దేవకుమార్ తో పాటు ఎర్ర మాసు మృత్యుంజయ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేయటమే రోటరీ ధ్యేయం



**తాడేపల్లి మేజర్ న్యూస్:** రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో చిగురు అనాధ ఆశ్రమంలో శనివారం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. 200 మంది బాల బాలికలకు ఉచితంగా కంటి,దంత, స్కిన్, పరీక్షలు నిర్వహించటం జరిగింది . ప్రజలకు సేవ చేయడమే రోటరీ యొక్క ధ్యేయమని రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు రావూరి రమేష్ బాబు అన్నారు.శనివారం రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో అమరావతి హాస్పిటల్, షైన్ హాస్పిటల్,అలోవయ హాస్పిటల్ వారి సంయుక్త సహకారంతో తాడేపల్లి ఉండవల్లి కరకట్ట వెంబడి ఉన్న చిగురు అనాధ ఆశ్రమంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు రావూరి రమేష్ బాబు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో చిగురు అనాధ ఆశ్రమంలో అమరావతి సూపర్ స్పెషాలిటీ, షైన్ మల్టీ స్పెషాలిటీ, అలోవియా హాస్పిటల్స్ వారి సంయుక్త సహకారంతో చిగురు అనాధ ఆశ్రమంలో ఉచితంగా 200 మంది బాల బాలికలకు కంటి సంబంధిత టెస్టులు ,డెంటల్, టెస్టులు స్కిన్ సంబంధించిన పరీక్షల నిర్వహించి వారికి ఉచితంగా మందులు అందజేసి నట్లు తెలిపారు.చైల్డ్ అండ్ మెటర్నల్ హెల్త్ ప్రోగ్రాంలో భాగంగా చిన్నారులకు ఈ ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# యువతకు ఉపాధి కల్పించేదే స్కిల్ డెవలప్మెంట్

## అధికారులు సమన్వయంతో పని చేయాలి

## ఆదేశించిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి..



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో జిల్లాలోని స్కిల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులందరూ సీడాప్ , డీఆర్డీఏ , మెప్మా అధికారులను సమన్వయం చేసుకొని నిరుద్యోగ యువతకు శిక్షణా , ఉపాధి కల్పించడంపై ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి పేర్కొన్నారు. శనివారం కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో స్కిల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులైన పీడీ డీఆర్డీఏ , ఏపిఎస్ఎస్.డీసి , డిఐసి , మెప్మా , స్టెప్ , బీసీ , ఎస్సీ కార్పొరేషన్స్ , ఎన్ ఐ సి , ఏ. బి. ఆర్.ఎస్.ఈ.టి.ఐ , సీడాప్ , నెహ్రూ యువ కేంద్రం , జిల్లా ఉపాధి శాఖల అధికారులతో జిల్లాలో జరుగుతున్న స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ , ప్లేస్మెంట్ కల్పించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే అంశాలపై గత సమావేశంలో తీసుకున్న చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్ మాట్లాడుతూ జిల్లాలో 9 స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని , నిర్మాణ రంగంలో, ఆటో మొబైల్ , వ్యవసాయ , బ్యూటిఫియన్ , హోటల్ మేనేజ్ మెంట్ , ఐటి రంగాల్లో యువతకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని , జిల్లాలోని స్వయం సహాయక సంఘాల ద్వారా కొన్ని యూనిట్లు ఇవ్వాలనుకుంటున్నామని , ప్రస్తుతం ఫిరంగిపురంలో రూ.40 లక్షలతో ఏర్పాటు చేసిన మహిళా మార్ట్ విజయవంతంగా నిర్వహించబడుతున్నదన్నారు. జిల్లా ఉపాధి అధికారి రఘు మాట్లాడుతూ జిల్లా ఉపాధి కార్యాలయాన్ని మోడల్ కెరియర్ సెంటర్ గా మార్చనున్నట్లు తెలుపుతూ , గత ఆరు మాసాల నుండి సీడాప్ తో కలసి నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో జాబ్ మేళాలు నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఏ.బి.ఆర్.ఎస్.ఈ.టి.ఐ డైరెక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఏసి రిపేర్ , ఫోటోగ్రఫీ , వీడియోగ్రఫీ లో శిక్షణ ఇస్తున్నామని , శిక్షణకు హాజరయ్యే దూరప్రాంతా యువతకు ఉచిత వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలోని పరిశ్రమలలో ఎన్ని ఖాళీలు వున్నాయో తెలియడం లేదని , యువత ఉద్యోగాల కోసం హైదరాబాదు వెళుతున్నారని , పరిశ్రమల శాఖను కూడా కమిటీ లో చేరిస్తే పరిశ్రమల్లో ఖాళీలు తెలుస్తాయని , తద్వారా యువతకు జిల్లాలోనే ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ క్రొత్త ప్రభుత్వంలో అమరావతి క్యాపిటల్ రీజన్ లో నిర్మాణ , సర్వే రంగాలకు ఎక్కువ డిమాండ్ ఉందని , నిర్మాణ రంగంలోని బిల్డర్ అసోసియేషన్ తో మాట్లాడి వారికి ఎలాంటి నైపుణ్యం గల వారు కావాలో తెలుసుకొని ఆయా రంగాల్లో యువతకు ఉపాధి కల్పించాల్సి వుందన్నారు. అలాగే మంగళగిరి చేనేత పరిశ్రమ దేశ వ్యాప్తంగా పేరు గాంచిందని , అక్కడ క్లస్టర్స్ ఏర్పాటు చేసి ఎలాంటి వృత్తి నైపుణ్యం గల వారు కావాలో , వారికి ఎలాంటి శిక్షణ ఇవ్వాలో , వారి జీవనోపాధి ఎలా వుంటుందో ఆలోచించి ప్లాన్ ఆఫ్ యాక్షన్ ను తయారు చేయాలన్నారు. ఐఐటీ , పాలిటెక్నిక్ కళాశాలలో స్కిల్ హబ్స్ ఏర్పాటు చేయాలని , ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన క్రింద యువతకు బేసిక్ , అడ్వాన్స్ ట్రైనింగ్ అందించాలన్నారు. యువతలో నైపుణ్యాభివృద్ధి పెంపొందించి వారు స్వయం ఉపాధి రంగాలలో మెరుగైన అవకాశాలు పొందేలా శిక్షణ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్ , పీడీ మెప్మా కె. వెంకటేశ్వర్లు , జిల్లా ఉపాధి అధికారి కే. రఘు , డిఎస్ డిఓ పి. ప్రణయ్ , డిప్యూటీ డైరెక్టర్ ఇండస్ట్రీస్ యం. సుధాకర్ , ఈడి బిసి కార్పొరేషన్ దుర్గాబాయి , స్టెప్ సిఈఓ కె. వెంకటేశ్వర్లు , ఈడి ఎస్సి కార్పొరేషన్ టి. ప్రేమ కుమారి , అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్ ఏ సి వి.నరసింహ రావు, ఏ.బి.ఆర్.ఎస్.ఈ.టి.ఐ డైరెక్టర్ రాజశేఖర్ , డిస్ట్రిక్ట్ మేనేజర్ మహిళా ప్రాంగణం తరపున కృష్ణవేణి , డిస్ట్రిక్ట్ మేనేజర్ సీడాప్ బి. శివరామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** గ్రామాల్లోని ప్రజలు వారి గృహాల వద్ద నీరు నిలవకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు వహించాలని గుంటూరు జిల్లా మలేరియా అధికారి సుబ్బరాయణం అన్నారు. డెంగీ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా ఫిరంగిపురంలో శుక్రవారం అవగాహన ర్యాలీ ను నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, సచివాల డిజిటల్ అసిస్టెంట్లకు ఆయన పారిశుద్ధంపై పలు సూచనలు చేశారు. గ్రామాల్లో మురుగు కాల్వలు సక్రమ నిర్వహణ చేయడం, బ్లీచింగ్,ఫాగింగ్ చేపట్టాలని మరీ ముఖ్యంగా పారిశుధ్యం పై ప్రజావగాహన ద్వారా సీజనల్ వ్యాదులు నివారించవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో విమాదేవి, పిహెచ్ సీ డాక్టర్ హనీ గ్రేస్, ఎం పి హెచ్ ఎస్ లు కె సుదర్శన్ రాజు, షేక్ రెహమాన్, సిహెచ్వోలు వెంకటలక్ష్మి , వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# నిండుకుండ లాగా మారిన ప్రాజెక్ట్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో..** ఎగువ కర్ణాటక రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆల్మట్టి డ్యాం పూర్తిస్థాయిలో నిండుకుండలా తునికి లాడుతూ అక్కడ చాలా గ్రామాలు ముప్పు గురవుతున్నాయి. అలాగే ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్న పరిస్థితుల్లో దిగువన ఉన్న జూరాల ప్రాజెక్టు కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుంది. తద్వారా జూరాల ప్రాజెక్టు 46 గేట్లను ఎత్తి దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు నీటిని వదులుతున్నారు. జూరాల ప్రాజెక్టు స్పిల్ వే ద్వారా 2 లక్ష 50 వేల 540 క్యూసెక్కులు అలాగే విద్యుత్ ఉత్పత్తి ద్వారా 19,668 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. మొత్తం 3 లక్షల 43, 888 వేల క్యూసెక్కుల నీరు విడుదల అవుతుండగా శ్రీశైలం ప్రాజెక్టుకు 2 లక్షల 36 వేల 443 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు సామర్థ్యం 885 అడుగులు కాగా 215.87 టీఎంసీల సామర్థ్యం నీటి నిలువ ఉంటుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టులో శనివారం ఉదయం నాటికి 863.40 అడుగులు చేరుకోగా 116.9200 టీఎంసీల సామర్థ్యం చేరుకుంది.

**ఏపీ, టీజీ విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది..**

శ్రీశైలం ప్రాజెక్టు వద్ద ఉన్న ఏపీ, తెలంగాణ రైట్, లెఫ్ట్ విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తున్నారు. ఏపీ విద్యుత్ కేంద్రం నుండి 25, 927 క్యూసెక్కుల నీటిని, తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుండి 31, 373 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వదులుతున్నారు. ఏపీ పంప్ హౌస్ నుంచి 6.908 మెగా యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుండగా తెలంగాణ పంప్ హౌస్ నుంచి 18. 087 మెగా యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# కూటమిలో కుదిరిన ఫార్ములా...!!

(మొదటిపేజీ తరువాయి)

దక్కుతాయి. మిగిలిన 40 శాతంలో జనసేనకు 30 శాతం పదవులు.. బీజేపీ కార్యకర్తలకు మిగిలిన పది శాతం పదవులు దక్కుతాయి. అదే సమయంలో జనసేన ఎమ్మెల్యేలు ఉన్న చోట 60 శాతం జనసేన కార్యకర్తలకు, 30 శాతం టీడీపీ కార్యకర్తలకు, 10 శాతం బీజేపీ కార్యకర్తలకు ఇస్తారు. బీజేపీ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో మాత్రం బీజేపీ కార్యకర్తలకు 50 శాతం పదవులు.. మిగిలిన 50 శాతం పదవుల్ని తెలుగుదేశం, జనసేన కార్యకర్తలకు ఇచ్చేలా నిర్ణయానికి వచ్చారు. తమ కార్యకర్తలతో జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నామినేటెడ్ పదవుల సర్దుబాటు మీద క్లారిటీ ఇచ్చారు. పార్టీ కోసం పదేళ్లుగా పని చేస్తున్న నాయకుల్ని పార్టీ గుర్తు పెట్టుకుంటుందని.. ఎమ్మెల్యేలు సైతం కష్టపడిన వారికి తగ్గ ఫలితం దక్కేలా పోస్టులు ఇవ్వాలన్న సూచన చేశారు. పార్టీ కోసం కష్టపడిన వారి జాబితాను రూపొందించాలని ఎమ్మెల్యేలను కోరారు నాగబాబు. పదేళ్లుగా పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించటం తమ బాధ్యతగా చెబుతున్న నాగబాబు.. పార్టీ కోసం పని చేసి కేసుల్లో చిక్కుకున్న వారి వివరాలని కూడా పంపించాలని కోరారు. పార్టీ కోసం ఇబ్బందులకు గురైన వారిని గుర్తించి.. వారికి అండగా నిలవటం.. పదవులు కట్టబెట్టే విషయంపై ప్రాధాన్యత ఇవ్వటం తమ లక్ష్యంగా చెప్పారు. ఫార్ములా బాగుంది. అమలులో ఎలాంటి సమస్యలు ఎదురవుతాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# దీనాపూర్ కళాశాల లో మహిళల చట్టాలు, సైబర్ క్రైమ్ అంశాలపై అవగాహన



**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** మిషన్ శక్తి – 100 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఫిరంగిపురం దీనాపూర్ లోని సెయింట్ జేవియర్స్ ఫార్మసీ కళాశాల నందు శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమం లో జిల్లా సఖి వన్ స్టాప్ సెంటర్ లీగల్ అడ్వైజర్ విజయలక్ష్మి మహిళా చట్టాలు , సైబర్ క్రైమ్ సేఫ్టీ, మహిళా రక్షణకు సంభందించిన టోల్ ఫ్రీ నెంబర్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలికలు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి అని,స్వీయ రక్షణ విద్యలు నేర్చుకోవాలని, మహిళా చట్టాలు, పోలీస్ శాఖ సేవల గురించి తెలుసుకునేలా విధ్యార్ధులకు అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని ఉమాదేవి , మండల అభివృద్ధి అధికారిని విమాదేవి , ఐ సి డి ఎస్ ప్రాజెక్టు అధికారిని ప్రసూన , కళాశాల ప్రిన్సిపాల్ జీవన్ , ఐసిడిఎస్ సూపర్వైజర్లు హేమలత, మహాలక్ష్మి, సునీత పాల్గొన్నారు.

# స్వస్థలం చేరుకున్న ,అమెరికాలో మృతి చెందిన, ఇద్దరు విద్యార్థుల భౌతిక కాయాలు





**తెనాలి టౌన్ న్యూస్:** అమెరికాలో వేరు వేరు ప్రాంతాల్లో, ప్రమాదవశాత్తు జరిగిన, ప్రమాదములలో మృతి చెందిన ఇరువురు విద్యార్థుల భౌతిక కాయలు శనివారం స్వస్థలం తెనాలి చేరుకున్నాయి. పట్టణంలోని ఐతానగర్ ప్రాంతానికి చెందిన వెటర్నరీ వైద్యురాలు జెట్టి హారిక అమెరికాలో , ఎంఎస్ చేయటానికి వెళ్ళింది. అక్కడ జరిగిన కారు ప్రమాదంలో ఆమె మృతి చెందిన విషయం విదితమే. శనివారం ఉదయం ఆమె భౌతిక కాయానికి బంధుమిత్రులు , పలువురు విచ్చేసి నివాళులు అర్పించారు, శోకసంద్రంలో ఉన్న ఆమె కుటుంబ సభ్యులను, ఓదార్చారు. అనంతరం ఆమె భౌతిక కాయానికి, స్థానిక హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు, నిర్వహించారు. అలాగే , ఐతానగర్ ప్రాంతానికే చెందిన మరొక విద్యార్థి, తాడిబోయిన రవితేజ ఈ నెల 18వ తేదీన, అమెరికాలో ఓ స్విమ్మింగ్ పూల్ లో ప్రమాదవశాత్తు కాలు జారిపడి మృతి చెందాడు. రవితేజ అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలోని హాస్టల్ లో గల విశ్వవిద్యాలయంలో ఉన్నత చదువులు నిమిత్తం గత సంవత్సరంలో వెళ్ళాడు. పలువురు ప్రముఖులు, స్నేహితులు ,బంధువులు, రవితేజ యొక్క భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం స్థానిక హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

# వైద్యం వికటించిందా..! ప్రాణాలుగోవిందా..!!

(మొదటిపేజీ తరువాయి)

అనుభవ లేమితో వ్యాధి నిర్ధారణ పరీక్షలు కూడా చేయటం విడ్డూరంగా ఉంది. మిడిమిడి పరిజ్ఞానంతో వైద్యం చేసి ఇష్టం వచ్చినట్టుగా రోగులకు సొంతంగా మందులు రాయటం ,ఇంజక్షన్లు కూడా చేస్తున్నారు మరి కొంతమంది కొద్ది నెలల పాటు ఆర్ఎంపీల దగ్గర అసిస్టెంట్లుగా పనిచేసిన వాళ్లు కూడా గ్రామాల్లో సొంతంగా క్లినిక్ లు ఏర్పాటు చేసుకుని వైజ్ వైద్యాన్ని ప్రారంభించడం పలుచోట్ల జరుగుతోంది.

**ప్రాణాలు పోతున్న చర్యలేవి..** ఆర్ఎంపీలు పరిధాటి వైద్యం చేస్తున్నా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి ఒకవైపు ప్రాణాలు పోతున్న పట్టించుకోరా అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ఇలాంటి ఘటన ప్రమాదం కాకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**కిల్లింగ్ ఇంజక్షన్స్..** ఇటీవల కొన్ని ప్రాంతాల్లో ఆర్ఎంపీడు చేసిన వైద్యం వల్ల కొంతమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. దీనికి ఆర్ఎంపీలు తరచూ చేస్తున్న వైద్యమే కారణమని పలువురు బాధితులు. చెబుతున్నారు. కొన్నిచోట్ల ఆర్ఎంపీల వైద్యంతో మృతి చెందిన వారు కూడా ఉన్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆర్ఎంపీ డాక్టర్ల వైద్యంపై వైద్యశాఖ అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. పలుచోట్ల ఆర్ఎంపీలు జ్వరంతో బాధపడుతున్న వారికి ఇంజక్షన్ ఇవ్వగా వారు త్రీవ అస్వస్థతకు గురైనట్లు కూడా విమర్శలు ఉన్నాయి. ఉదాహరణగా గత రెండు రోజుల క్రితం వినుకొండలో ఒక ఆర్ఎంపీ డాక్టర్ నిర్వాకం వల్ల రైతు చనిపోయాడని వార్తలు వచ్చాయి. దీనిపై విచారణ చేయాలని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదేశించడం విశేషం.

# శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి





పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య హీరో

నియోజకవర్గంలో శానిటేషన్ పనుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు.నరసరావుపేట మున్సిపల్ సచివాలయ శానిటేషన్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.గత కొద్ది రోజులుగా వర్షాలు తీవ్రంగా పడుతున్న నేపథ్యంలో వ్యాధులు వ్యాపించే అవకాశాలు న్నాయని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కొన్ని ప్రాంతాల్లో మురుగు నీరు రోడ్లపై పారుతోందని, ఫలితంగా దోమలు వ్యాపిస్తున్నాయనే ఫిర్యాదులు ప్రజల నుండి ఎక్కువగా వస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యం గురించి ఆలోచించి, సరైన నిర్ణయం తీసుకునే బాధ్యతాయుతమైన స్థానంలో మనం ఉన్నాము ఎప్పుడూ ప్రజల కోసం ముందుండి పని చేయాలన్నారు.మనం చేసే పనే మనకు గుర్తింపు

▸ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

తీసుకొస్తుందనే విషయాన్ని గుర్తెరిగి పని చేయాలని సూచించారు. యంగ్ అండ్ యాక్టివ్ సిబ్బంది ఎక్కువగా ఉన్నారు.అభివృద్ధి,పారిశుధ్య నిర్వహణ మన ఇంటి నుండే మొదలవ్వాలని గాంధీ చెప్పారన్నారు.ఆ సూత్రాన్ని నా ఆస్పత్రి విషయంలో శ్రద్ధగా పాటించాననీ,సచివాలయం నుండి మీరు ప్రారంభిస్తే మీ ప్రాంతం మొత్తం బాగుపడుతుంది. సమస్య ఎక్కడైనా ఉంటే తక్షణమే అధికారులకు వివరించండి.అవసరమైతే నేను కూడా రంగంలోకి దిగి చర్యలు తీసుకుంటాను. అక్రమ భవన నిర్మాణాల విషయంలో కచ్చితంగా చట్టం పాటించాల్సిందేనన్నారు.సైడ్ కాలువల విషయంలో గత ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శించిందని పేర్కొన్నారు.ఇళ్ల నుండి వచ్చే మురుగు తొలగింపు పై దృష్టి పెట్టాలన్నారు.ఇప్పుడు పట్టించుకోకుంటే.. తర్వాత వ్యాధులు ప్రబలితే పరుగులు పెట్టినా ఫలితం ఉండబోదన్నారు.మీకు ఏ స్థాయిలో శానిటేషన్ సిబ్బంది కావాలో చెప్పండి,ఏమేం సదుపాయాలు కావాలో కూడా మీరే చెప్పండి, మొత్తం కల్పించేందుకు బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఎవరైనా పని చేయకపోయినా కొంత కాలం వేచి చూస్తానని,అప్పటికీ చేయకుంటే మాత్రం చర్యలు తప్పవన్నారు.రాష్ట్ర అభివృద్ధికి యువత పాత్ర అత్యంత కీలకమైనదని,ఎవరో చెప్పే వరకు కాకుండా అభివృద్ధి పై మీ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. పని చేసిన సిబ్బందికి అవార్డులు, రివార్డులు ఇచ్చేలా చూసుకుంటా నన్నారు.ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలని,వాటిని పరిష్కరించే బాధ్యతను వ్యక్తిగతంగా తీసుకుంటానని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ శానిటేషన్ సిబ్బందికి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొట్ట కిరణ్,వాసిరెడ్డి రవి,కొవ్వూరు బాబు,మస్తాన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మహానంది శోభాయాత్ర



వినుకొండ, మేజర్ న్యూస్ : వినుకొండ డిపో నుండి మహానంది,యాగంటి, అహోబిలం, ఒంటిమిట్ట, బ్రహ్మంగారి మఠం, సిద్దయ్య మఠం పుణ్యక్షేత్రాలు యాత్ర కొరకు బస్సులు పెట్టడం జరుగుతుందని మేనేజర్ కోటేశ్వర నాయక్ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సులు 09వ తేదీ శుక్రవారం సాయంత్రం 9.00 గంటలకు వినుకొండ నుండి బయలుదేరి 10వ తేదీ శనివారము ఉదయం 4.00 గంటలకు మహానంది చేరుకొని దర్శనం చేసుకొని 11.00 గంటలకు యాగంటి చేరుకొని,సాయంత్రం అహోబిలం చేరుకొని దర్శనం అయిపోయిన తరువాత రాత్రికి ఒంటిమిట్ట చేరుకొని 11.08.2024 న ఉదయం రాములవారి దర్శనం చేసుకొని మధ్యాహ్నానికి బ్రహ్మంగారి మఠం,సిద్దయ్య మఠం లను దర్శించుకొని 12.08.2024 ఉదయం వినుకొండ చేరుకొంటాయి అన్నారు.సూపర్ లగ్జరీ బస్సు టికెట్ ధర 1500 రూపాయలుగా నిర్ణయించామన్నారు. ఆసక్తి వున్నవారు డిపోలో సంప్రదించాలన్నారు.

## టిట్కో గృహాల్లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఊరుకునేది లేదు : ప్రత్తిపాటి



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేను మంత్రిగా ఉన్నప్పుడు ఇలా పేదవారికి ఎక్కువ గృహాలు కడుతున్నాను అంటే అడిగి అడగకముందే నాకు నిధులు కేటాయించి ఒక స్మార్ట్ సిటీగా తయారు చేస్తే గత పాలకులు వచ్చి అక్రమాలు అరాచకాలు గంజాయి బ్రోతల్ హౌసులు నడిపే విధంగా ఈ చిట్కో గృహాన్ని తయారు చేశారు. అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే టిట్కోగృహాల వద్దకు వెళ్లి పరిశీలించి మాట్లాడుతూ. టిట్కో గృహాలలో నిరుపేదలు ఇల్లు లేని వారు స్వచ్ఛందంగా నివసించే విధంగా చేస్తాను తాకట్టు పెట్టుకోవాలన్న అక్కడ ఆ గృహం కొనాలన్నా ఊరుకునేది లేదు పేదవాడు సంతోషం గా ఉండటమే మా ప్రభుత్వ లక్ష్యం అలా చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటాం మన్నారు.టిట్కో గృహాలను స్మార్ట్ సిటీగా తయారు చేయడమే నా లక్ష్యం అక్కడ ఎవరు అవకతవకలు చేయాలని చూసినా రౌడీయిజం చేయాలని చూసిన గంజాయి బ్రోతల్ ఇజం చేయాలని చూసిన ఆఖరికి నా పార్టీ వారు సైతం తప్పు చేసినా ఊరుకునేది లేదు అని తెలిపారు.

## ఇంజక్షన్ వికటించి రైతు కూలి మృతి



న్యూజెండ్ల, మేజర్ న్యూస్ : ఆర్ఎంపి వైద్యులు చేసిన ఇంజక్షన్ వికటించి రోగి మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది.మండలంలోని బుర్రిపాలెం గ్రామానికి చెందిన తాటి శ్రీను(28) కాలుకి గడ్డ రావడంతో రవ్వవరం లోని ఆర్ఎంపీ వైద్యులు మల్లికార్జున రెడ్డి వద్దకు ప్రాథమిక చికిత్స నిమిత్తం వెళ్ళాడు. ఆర్.ఎం.పి వైద్యులు మల్లికార్జున రెడ్డి రోగి కాలుపై ఉన్న గడ్డకు ఆపరేషన్ చేసి గడ్డ తొలగించాడు. దీనితో రోగి కాలు వాచి తీవ్రంగా నొప్పి రావడంతో వెంటనే నొప్పికి ఇంజక్షన్ చేశాడు.దీనితో ఇంజక్షన్ వికటించి రోగి శ్రీను శరీరంపై దద్దులు, వాంతులు రావటంతో కుటుంబ సభ్యులు వినుకొండ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకు వెళ్ళుతుండగా రోగి మార్గమధ్యలో మృతి చెందాడు.ఫస్ట్ ఎయిడ్ చేయాల్సిన ఆర్.ఎం.పి గడ్డకు ఆపరేషను చేసి ఇంజక్షన్ చేయటం వలనే శ్రీను చనిపోయాడని,ఇందుకు బాధ్యుడైన ఆర్ఎంపి మల్లికార్జున్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

## రైతులకు సబ్సిడీ విత్తనాలు పంపిణీ



వెల్దుర్తి, మేజర్ న్యూస్ : వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామంలో గల రైతు భరోసా కేంద్రం నందు గుండ్లపాడు గ్రామ టిడిపి నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఆ గ్రామ రైతులకు కందులు పంపిణీ చేయడం జరిగింది ఆయన మాట్లాడుతూ ఇవి లాం యూనివర్సిటీ నుంచి రీఫార్డ్ చేయబడిన విత్తనాలు ఎక్కువ దిగుబడి వస్తుంది రైతులందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో రైతు మిత్ర మొన్న నాయక్ మరియు రైతులు పాల్గొన్నారు

# ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు

### మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే జీవి

వినుకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంనందు ఏర్పాటు చేసినటువంటి డాక్టర్ అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకల కార్యక్రమానికి శనివారం ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జి.వి ఆంజనేయులు,మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు పాల్గొన్నారు. తొలత వారు అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఈ దేశానికి ఏనలేని సేవ చేశారని,వారు ఒక ఆదర్శ రాష్ట్రపతిగా దేశానికి సేవలందించా రన్నారు.పేదరిక నిర్మూల జరగాలని మన భారతదేశంలో పేదరికం లేకుండా చేయాలని గొప్ప ఆశయంతో ముందుకు నడిచినటు వంటి అబ్దుల్ కలాంని ఎప్పటికీ కూడా



ప్రజలు మర్చిపోలేరని అన్నారు.సైంటిస్ట్ గా అపారమైన అనుభవంతో దేశానికి సేవ చేసారని,అలాగే మాజీ ప్రధాని అయినటువంటి వాజ్ పాయ్,అద్వానీ ముఖ్య మంత్రి చంద్రబాబు వీరందరి కోరిక మేరకు ఆనాటి బీజేపీ ప్రభుత్వం ఏకాగ్రీవంగా రాష్ట్రపతిగా ఆమోదించారని అన్నారు.అలాంటి గొప్ప వ్యక్తి అని,ఒక ఆదర్శ భావాలు కలిగిన వీరు ఈదేశానికి, రాష్ట్ర ప్రజలందరికీ సేవలు అందించారని కొనియాడారు. రాష్ట్రంలో కలాం ఆశయ సాధన జరగాలంటే ఆశాయాలను యువత ప్రతి ఒక్కరు కూడా ముందుకు రావాలని కోరుకుంటున్నాము అన్నారు. అలాగే ఈరోజు కలాం వర్ధంతి సందర్భంగా వారికి నివాళులర్పించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు మక్కేన మల్లికార్జున, పట్టణ టిడిపి అధ్యక్షులు పఠాన్ అయుబ్ ఖాన్, టిడిపి నాయకులు రియల్ ఎస్టేట్ జానీ,బీసీ నాయకులు గుంజి కాలింగ రాజు, గంగినేని ఆంజనేయులు, కుంట కోటిరెడ్డి, ఈశ్వరయ్య, గుంజర పున్నయ్య, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఆటో స్టాండ్‌గా మారిన తాలూకా బస్టాండ్

▸ అధికారుల పర్యవేక్షణ లోపంతో

▸ ప్రైవేటు వాహనాలు పార్కింగ్

సత్తెనపల్లి, మేజర్ న్యూస్ : పట్టణంలో సత్తెనపల్లి తాలూకా నుండి గుంటూరు వైపు వెళ్లే బస్ స్టాప్ ను, మాచర్ల వైపు వెళ్లే బస్ స్టాప్ ను, ఆటో డ్రైవర్లు ఆటో స్టాండ్ గా మార్చేశారు. ప్రయాణికులకు, బస్సులకు ఇబ్బందిగా ఉండటం వలన గత కొద్ది రోజుల క్రితం వందల సంవత్సరాల నాటి వేప చెట్టును కూడా మున్సిపల్ అధికారులు తొలగించడం అయినది. అయినప్పటికీ సత్తెనపల్లి తాలూకా నుండి గుంటూరు వైపు వెళ్ళే బస్సులు,మాచర్ల వెళ్లే వైపు బస్సుల దగ్గర ఉంటున్న ప్రయాణికులకు ఇబ్బందికరంగానే ఉంటుంది. ఈ రెండు వైపులా వెళ్లే ప్రదేశాలను ఆటో డ్రైవర్లు ఆటో స్టాండ్లుగా



మార్చేశారు.సత్తెనపల్లి పట్టణంలోని తాలూకా సెంటర్ వద్ద నిత్యం ఆటోలు నిలిచి ఉండడం వలన ఆర్టీసీ బస్సులను నిలపడానికి స్థలం కూడా లేక నడిరోడ్డు పైన ఆపుతున్నారు. నడిరోడ్డు పైన బస్సులు ఆపడం వలన పెద్దవాళ్లు దిగడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారు. దీనిని అటు ఆర్టీసీ మేనేజ్మెంట్ గాని పోలీస్ డిపార్ట్మెంట్ గాని పట్టించుకోని చర్యలు తీసుకున్న దాఖలాలు కనబడడం లేదు. ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్న ఆటో డ్రైవర్ల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ఆర్ఎంపిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించిన : జీవీ

- ఇంజక్షన్ వికటించి మృతి చెందిన శ్రీను మృతదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జీ.వి
- బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా





**వినుకొండ, మేజర్ న్యూస్ :** అసమర్థ వైద్యంతో పేద రైతుకూలీని బలి తీసుకున్న ఆర్ఎంపి మల్లికార్జున రెడ్డి పై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న శ్రీను మృతదేహాన్ని శనివారం ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే సందర్శించి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ నూజెండ్ల మండలం బుర్రిపాలెం గ్రామానికి చెందిన మేకలు కాసుకునే పేద రైతు కూలీ తాటి శ్రీను (32) కాలికి కురుపు (గడ్డ) రావడంతో రవ్వారంలోని ఆర్ఎంపి వైద్యులు మల్లికార్జున రెడ్డి వద్దకు వెళ్లగా కాలిపై కురుపును తొలగించి ఇంజక్షన్ చేయడంతో శ్రీను శరీరమంతా దద్దులు, వాంతులు కావడంతో కుటుంబ సభ్యులు శ్రీనుని వినుకొండ తరలిస్తుండగా మృతి చెందడం బాధాకరమన్నారు .కాలికి కురుపుతో వెళ్లిన శ్రీనుకు ఆర్ఎంపి ప్రాథమ చికిత్స అందించకుండా,నిబంధనలకు విరుద్ధంగా కురుపు గడ్డ తొలగించడం,ఇంజక్షన్ చేయడంతో వికటించి చనిపోవడం జరిగిందన్నారు.ఆర్ఎంపి మల్లికార్జున రెడ్డి అసమర్ధ వైద్యంతో పేద రైతు కూలీ ప్రాణం పోయి భార్య,నలుగురు పిల్లలు అనాధలు అవడానికి కారకుడయ్యాడని,శ్రీను మరణానికి కారకుడైన ఆర్ఎంపి మల్లికార్జున రెడ్డి పై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ ఆర్ఎంపీ పరిధినిదాటి కురుపు గడ్డను తొలగించడం,నొప్పితో బాధపడుతున్న శ్రీనుకి డేట్ ముగిసిన ఇంజక్షన్ చేయటం వలన వికటించి శ్రీను చనిపోయాడని, ఆర్ఎంపి మల్లికార్జున రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్ర మంలో జనసేన నియోజకవర్గం సమన్వయ కర్త కొణిజేటి నాగ శ్రీను రాయల్, మండల టిడిపి అధ్యక్షుడు మీసాల మురళీకృష్ణ యాదవ్, టిడిపి నాయకులు సోమేపల్లి బ్రహ్మయ్య, రొడ్డ వీరాంజనేయరెడ్డి, గంగినేని బాబు, గంగినేని ఆంజనేయులు,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మాజీ రాష్ట్రపతికి ఘన నివాళులు



**వినుకొండ, మేజర్ న్యూస్ :** భారత మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఉప్పలపాడు బాలికల గురుకు లపాఠశాల యందు అబ్దుల్ కలాం ఫౌండేషన్ సేవా సొసైటీ వ్యవస్థాపకులు చందోలు నాగమణి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భ సొసైటీ వ్యవస్థాపకులు నాగవాణి మాట్లాడుతూ బాల్యం నుండి పేదరికంలో ఉండి, కష్టపడి చదివి శాస్త్రవేత్తగా దేశానికి అందించిన సేవలు శ్లాఘనీయమన్నారు. విద్యార్థి విద్యార్థులు కలాంని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. ప్రిన్సిపాల్ రమణమ్మ మాట్లాడుతూ కలలు కనండి కలలు సాకారం చేసుకోండి అనీ చెప్తూ ఉండేవారనీ గుర్తు చేసారు. నాగేశ్వరమ్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు స్పెషల్ అవేర్నెస్ ప్రోగ్రాం



**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సులో హెల్మెట్ వాడకం వలన ప్రమాదాల నివారణ గురించి శనివారం స్పెషల్ అవేర్నెస్ ప్రోగ్రాముడు న్యాయ నిపుణుల సమక్షంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమములో ముఖ్య అతిథిగా జిల్లా లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి వై వి ఎస్ పి జీ పార్థ సారథి,వినుకొండ మండల లీగల్ సెల్ సర్వీసెస్ చైర్మన్,జూనియర్ సివిల్ జడ్జి ఎం మహతి లు పాల్గొన్నారు. జిల్లా జడ్జి మాట్లాడుతూ హెల్మెట్ యొక్క వాడకం వాటి యొక్క ఉపయోగాలు,ప్రమాదాలు జరగకుండా ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు.మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని అలా ఇస్తే ఏమైనా ప్రమాదాలు సంభవించినప్పుడు ఇబ్బందులు పడవలసి వస్తుందని,కోర్టు కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలియజేశారు.ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించి జాగ్రత్తగా వాహనాలు నడపాలని తెలియజేశారు.ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలియజేశారు.ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా వాహనాలు నడిపినచో ప్రమాదాలు సంభవించినప్పుడు ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ కూడా రావు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె ఎస్ ఎన్ వి నాయుడు,సెక్రటరీ పఠాన్ గౌస్ మొహిద్దిన్ ఖాన్,వైస్ ప్రెసిడెంట్ గాలి నాగరాజు,కోశాధికారి చీమకుర్తి బ్రహ్మం,సీనియర్ న్యాయవాదులు నలబోతుల రామ కోటేశ్వరరావు, పీజె లుకా, పి సైదారావు,టి హనుమంతరావు,ముప్పాళ్ళ జ్ఞానేశ్వర్ రావ్,కే సుందర్ రెడ్డి,చెన్నకేశవరెడ్డి, వి అమర్ బాబు,జె తిరుపతిరావు,పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ సాంబశివరావు,రూరల్ ఇన్స్పెక్టర్ యు సుధాకర్, పట్టణ ఎస్ఐ కృష్ణారావు, అయినవోలు ఎస్సై లక్ష్మీనారాయణ రెడ్డి,పి ఎస్ ఐ శివరామకృష్ణ, పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య లేకుండా చూస్తా : ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా 2.3 నెలలుగా పట్టణ వాసులకు ఏర్పడిన తాగు నీటి సమస్యకు చరమగీతం పాడనున్నానని, పట్టణ వాసులకు తాగు నీటి సమస్య లేకుండా చేయడమే నా ప్రథమ లక్ష్యం అని మాజీ మంత్రి వర్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారు తెలియజేసారు. శనివారం ఉదయం11 గంటల నుండి సుమారు రెండు గంటలు పాత మంచి నీటి చెరువు వద్ద మోటార్ల ద్వారా నీటిని నింపుతున్న పనులను ప్రత్తిపాటి పుల్లారావు పర్యవేక్షించారు. అనంతరం కొత్త మంచి నీటి చెరువు ను నింపుతున్న పనులను పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మట్లాడుతూ, పేట తాగు నీటి సమస్యను ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. 5 టిఎంసి ల నీరు పట్టణ వాసుల తాగు నీటి అవసరాలకు సరిపోవని, మరో 3 టిఎంసి ల నీరు అదనంగా కావాలని అడిగి,వారిని ఒప్పించడం జరిగిందని ప్రత్తిపాటి పుల్లారావు గారు తెలిపారు.గత బుధవారం నుండి మొదలైన నీటి విడుదల వచ్చే నెల 6 వ తారీఖు వరకు ఉంటుందని తెలియజేసారు. ఇక నుండి పట్టణం లోని మెరక ప్రాంతాలలో కూడా నీటి సమస్య లేకుండా నీటి పరిమాణాన్ని పెంచి సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.అంతేకాకుండా ఎన్టీఆర్ సుజల ద్వారా 2/- రూపాయలకే మినరల్ వాటర్ ను ఆగష్టు 15 వ తేదీ నుంచి 25 అవుట్ లెట్ ద్వారా ప్రజలకు అందించే ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలియజేసారు. కిన్లే నీటితో సమానంగా నాణ్యత కలిగిన మినరల్ వాటర్ ను కేవలం 2 రూపాయలకే ప్రజలకు అందించి తద్వారా ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచే కార్యక్రమము చేపట్టనున్నట్లు వారు ఈ సంధర్భంగా తెలియజేసారు. టిడ్కో నివాస గృహాలు విషయంలో కూడా ప్రత్యేక పర్యవేక్షణ తీసుకుంటున్నామని, అందులో భాగంగానే పట్టణ సిఐ. గారిని పల్లె నిద్ర చేయమని ఆదేశించామని తెలిపారు. త్వరలో నేను కూడా స్వయంగా టిడ్కో గృహాల వద్ద పల్లె నిద్ర కార్యక్రమము చేస్తానని తెలియ జేసారు. టిడ్కో గృహాల వద్ద ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా ఇక ఉపేక్షించమని, అటువంటి చర్యలకు పాల్పడే వారిపై ఉక్కు పాదం మోపుతానని తెలిపారు. నాడు జిల్లాలో ఎవరికీ సాధ్యం కాని విధంగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ 52 ఎకరాల సముదాయంలో కట్టిన 4500 ఇళ్లను అర్హులకే అందించి, ఒక ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు ఇక్కడ నివాసం ఉండేలా చర్యలు తీసుకోనున్నట్లు వారు తెలిపారు.

## అబ్దుల్ కలాం దేశ సేవలు మరువలేనివి :చదలవాడ

పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



మిస్సైల్ మ్యాన్ అబ్దుల్ కలాం లాంటి వ్యక్తి మన దేశానికి చెందిన వారు అని చెప్పుకోవడానికి గర్వపడుతున్నానని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు.నరసరావుపేట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళి అర్పించారు.నిరుపేద కుటుంబంలో పుట్టినప్పటికీ పట్టువిడువని విక్రమార్కుడిలా కష్టబడి అంచెలంచెలుగా ఎదిగిన క్రమం అద్భుతం అన్నారు.మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా నుండి రాష్ట్రపతి వరకు కలాం దేశం కోసం చేసిన సేవను ఎల్లప్పుడూ మనం స్మరించుకోవాల్సిందేనని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అన్నారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులు, వికలాంగుల బస్ పాసులకు మీనాక్షి కంటి వైద్యశాల ఆర్థిక సాయం



**మాచర్ల మేజర్ న్యూస్ :** పేద విద్యార్థులలు,వికలాంగుల బస్ పాసులకు మాచర్ల పట్టణంలోని సాగర్ రోడ్ లో ఉన్న పీఎస్ఆర్.ఆంజనేయులు – మీనాక్షి కంటి వైద్యశాల యాజమాన్యం పేద విద్యార్థులకు, వికలాంగుల ఉచిత బస్ పాస్ పంపిణీ కొరకు రూ.15000 లు ఆర్థిక సాయాన్ని విరాళంగా మాచర్ల ఆర్టీసీ డిపో వారికి చైర్మన్ చిరుమామిళ్ల కృష్ణయ్య అందించారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ డాక్టర్ ఎస్.మురహరిరావు, డైరెక్టర్లు సిహెచ్. నరసింహారావు, కర్నాటి శ్రీనివాసరావు, ఎం.లక్ష్మీనారాయణ, ఎస్.గోపిరెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఆర్.పిచ్చయ్య, కంట్రోలర్ లాలు నాయక్ లు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చైర్మన్ చిరుమామిళ్ల కృష్ణయ్య, మాట్లాడుతూ పిఎస్ఆర్ ఆంజనేయులు మీనాక్షి కంటి వైద్యశాల తరఫున భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం




**వినుకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని ఏనుగుపాలెం గ్రామపంచాయతీ నందు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం డయేరియా అవగాహన సదస్సును సర్పంచి మాదినేని వెంకటలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ మిషన్ మండల కోఆర్డినేటర్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఓడిఎఫ్ ప్లస్, జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఒడియఫ్ ప్లస్ ద్వారా ప్రతి ఇంటికి మరుగుదొడ్డి కట్టించుకోవాలని, కట్టించుకున్న మరుగుదొడ్లు ఉపయోగించాలని తెలియజేశారు. తద్వారా సీజనల్ వ్యాధులైన డయేరియా వ్యాధులను అరికట్టవచ్చని తెలియజేసినారు. టీడీపీ నాయకులు ఆంజనేయులు మాట్లాడుతూ త్వరలోనే ప్రతి ఇంటికి కుళాయి కలెక్షన్ ఇప్పిస్తామని, డ్రైనేజీలు లేని రోడ్లకు డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామని,ఇప్పటికీ కొన్ని వీధులలో సైడ్ కాలువలు లేవు కనుక సైడ్ కాలవలు ఏర్పాటు చేస్తామని, గ్రామ అభివృద్ధికి అన్ని విధాలతో తోడ్పాటు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మ రామాంజమ్మ,పంచాయతీ కార్యదర్శి ఆర్ నరసయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సాయి చందు, ఏఎన్ఎం దేవిక,ఆశ వర్కర్స్, సచివాలయం సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు సెయింట్ అన్స్ పాఠశాల విద్యార్థుల ఎంపిక






**క్రోసూరు, మేజర్ న్యూస్ :** వచ్చే నెల 17, 18, 19 వ తేదీలలో శ్రీకాకుళంలో జరగనున్న 11వ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు క్రోసూరులోని సెయింట్ అన్స్ పాఠశాల విద్యార్థులు ఎంపికైయ్యారు. పాఠశాలకు చెందిన పఠాన్ ఇబ్రహీం ఖలీల్, గుంటూరు తనూజ, కంభంపాటి దీవెన ఎంజల్, కారుమంచి పూజిత ఎంపిక అయ్యారు. సదరు క్రీడాకారులును పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ మేరీ రజిత అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా మాజీ రాష్ట్రపతి వర్ధంతి కార్యక్రమం



**క్రోసూరు, మేజర్ న్యూస్ :** క్రోసూరు మండల ప్రజా పరిషత్ ఆవరణలో మిస్సైల్ మ్యాన్ భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటమునకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పెరుమాళ్ళపల్లి కోటయ్య ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు గార్లపాటి దాస్ బయ్యవరం వైసీపీ నాయకుడు కడియం రామారావు చిలక కిష్టారావు పెరుమాళ్ళపల్లి రాజశేఖర్ అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మన దేశానికి చేసిన సేవలు రేపటి భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆ మహానుభావుని తొమ్మిదవ వర్ధంతిని పురస్కరించుకొని ఘన నివాళులు అర్పిస్తూ ఆయన ఆశయ సాధనను కొనసాగిద్దాం అన్నారు.

**తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో..**



మహనీయులు అబ్దుల్ కలామ్ అని టీడీపీ సీనియర్ నాయకుడు కాండ్రు కాశియ్య అన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ వర్ధంతిని పురస్కరించుకొని క్రోసూరు జడ్పీ పాఠశాలలోని కలామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన దేశానికీ చేసిన సేవలకు పద్మభూషణ్, పద్మ విభూషణ్, భారతరత్న పురస్కరాలు ఆయన పేరు ముందు చేరి మరింత ఇనుమడింపజేశాయన్నారు. అనంతరం కాశీయ్యను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ ఏకుల ప్రసాద్, టీడీపీ నాయకులు అనుముల వెంకట్రామిరెడ్డి, ఏపూరి నాగేశ్వరావు, మన్నెం శ్రీనివాస్, కాండ్రు సాంబయ్య, దుద్దుల యోహాను, కర్నాటి కృష్ణారావు, షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు

## పండుగలా సభ్యత్వం నమోదు చేయాలి



**క్రోసూరు, మేజర్ న్యూస్ :** ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ కమిటీ సంయుక్త కార్యదర్శి బయ్యవరపు నరసింహారావు మాట్లాడుతూ ఈ సభ్యత్వం అనేది ఒక పండుగలా చేయాలలని ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ అనేది కలిగి ఉండాలి ప్రతి మనిషికి ఇన్సూరెన్స్ అనేది ఒక భరోసాగా వుండాలి ఇలా ప్రతిష్టాత్మకంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పెట్టిన క్రియశిలక సభ్యత్వం ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరారు. పేదరికంలో ఉన్న ప్రతి ఒక్కరికి పార్టీ నాయకులందరు కలిసి ఈ సభ్యత్వాన్ని చేయించాలన్నారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఏది చెప్పినా అది మేము చేయటానికి సిద్ధంగా ఉన్నాము అలాగే మన పార్టీ తరఫున ఏ కేసులు ఉన్నా మనవారికి పథకాలు రాకపోయినా ప్రతి విషయంలో మీకు నేను ముందుండి చేయిస్తాను నాయకులతోపాటు ప్రతి విషయంలో నేనున్నా అనే క్రియాశీలక సభ్యత్వాలు కూడా చేయించడం జరుగుతుంది అని అన్నారు.

## అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** వైసీపీ ఐదేళ్ల కాలంలో నియోజకవర్గంలో నిలిచి పోయిన అభివృద్ధి ని కూటమి ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పరుగులు పెట్టిస్తున్నారని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ప్రజల సమస్యలపై అవగాహన, వాటిని పరిష్కరించాలన్న చిత్తశుద్ధి ప్రత్తిపాటి పుల్లారావుకు మెండుగా ఉన్నాయి కాబట్టే , ప్రజల ఆకాంక్షల మేరకు పరిపాలన కొనసాగిస్తూ అధికారం చేపట్టిన కొన్ని రోజుల్లోనే అనేక సమస్యలను పరిష్కరించారని హర్షం వ్యక్తం చేశారు.

**వైసీపీ పాలనలో అవినీతి తప్ప అభివృద్ధి శూన్యం**

ఐదేళ్ల వైసీపీ పరిపాలన కాలంలో చిలకలూరిపేట నియోజకవర్గంలో ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పని చేయకపోగా, ఎన్నడూ లేని విధంగా తీవ్ర అవినీతికి పాల్పడ్డారని బాలాజి ఆరోపించారు. గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకాలు అటకెక్కాయని, తాగునీటిని సైతం కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు, పట్టణంలో వర్షాకాలంలో సైతం పలు శివారు కాలనీలకు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసే నీరే దిక్కని, అమృత్ థకం అటకెక్కిందని, ఈ పథకానికి నిధులు ఇస్తామని స్వయాన మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహనరెడ్డి ప్రకటించినా ఇంతవరకు

- **నియోజకవర్గంలో ప్రజల ఆకాంక్షల మేరకు పరిపాలన**
- **ఐదేళ్ల వైసీపీ పాలనలో అవినీతి తప్ప అభివృద్ధి ఏది**
- **జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**



నిధులు విడదల చేయలేదన్నారు.
సాగర్ పొడిగించి సాగునీరు అందిస్తామని ఆర్భాటంగా ప్రకటించినా ఆ దిశగా ఒక్క అడుగు కూడా పడలేదన్నారు. నియోజకవర్గ పరిధిలో వేలాది ఎకరాలకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకాలు నిర్వీర్యంగా మారాయని, మరమత్తులకు సైతం ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదన్నారు. నియోజకవర్గ పరిధిలో రోడ్ల దుస్థితి దయనీయంగా మారిందని, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు ఉన్న జాడలేకుండా పోయిందన్నారు. ఐదేళ్ల పాలనలో ఒక్క రోడ్డు మరమత్తులకు నోచుకోలేదని మండి పడ్డారు. సహజ వనరులను దోచుకుంటూ నదులను తోడేసి.. వాగులను కొల్లగొట్టారని విమర్శించారు. పేదలకు సొంతింటి కల దూరం చేశారని, గత ప్రభుత్వ హయాంలో పూర్తయిన టిడ్కో గృహాలను లబ్దిదారులకు అందజేయటం లోనూ అలసత్వం ప్రదర్శించారని దుయ్యబట్టారు. కార్మికులకు ఆటో నగర్ దరి చేరలేదని ఆరోపించారు.

**ప్రత్తిపాటి ఆధ్వర్యంలో పరుగులు పెడుతున్న అభివృద్ధి**

ప్రజా తీర్పు చరిత్రాత్మకమని, రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి పరుగులు పెడుతుందని బాలాజి అభివర్ణించారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంటనే పట్టణ ప్రజలకు తాగునీటికి సాగర్ జలాలు విడదల చేయించారని, టిడ్కో గృహాల్లో పారిశుధ్య నిర్వహణతో పాటు, శాంతిభద్రతల నిర్వహణకు పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటు చేయించారని వెల్లడించారు. పట్టణంలో అంటు వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యం మెరుగుకు చేపట్టిన చర్యలు ప్రజల మన్ననలు పొందాయని పేర్కొన్నారు. దీంతో పాటు ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో చిలకలూరిపేట మోటారు కార్మికులకు ఆటోనగర్, గ్రామాల్లో, పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం , కొండవీడు అభివృద్ధి, రైతులకు సాగునీరు, ఎత్తిపోతల పథకాల మరమత్తులు ఇలా అనేక అంశాలపై ప్రత్తిపాటి దృష్టి సారించనున్నారని వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వానికి ముందు చిలకలూరిపేటలో అభివృద్ధికి బాటలు వేసిన ప్రత్తిపాటి, తన మార్కు పాలనతో ప్రజల హృదయాల్లో నిలిచిపోనున్నారని పేర్కొన్నారు.

## జీవితంలో కల్చరల్ ప్రోగ్రామ్స్ ఎంతో ముఖ్యం : ఎమ్మెల్యే ప్రత్తిపాట

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** డివై వైఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక చిలకలూరిపేట పట్టణంలోని గ్రాండ్ వెంకటేష్ కళ్యాణమండపంలో శనివారం ఏర్పాటు చేసిన పల్నాడు స్టూడెంట్ యూత్ కల్చరల్ ఫెస్ట్ - 2024 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, చిలకలూరిపేటనియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరై. ఈ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రత్తిపాటి మాట్లాడుతూ యువత జీవితంలో కల్చరల్ ప్రోగ్రామ్స్ ఎంతో ముఖ్యమని, కనుకనే మన పూర్వీకులు అన్ని రంగాలను ప్రోత్సహించేవారు, అంతరించిపోతున్న కళలను యువత ప్రోత్సహించడం ఎంతో అభినందనీయం అని పేర్కొన్నారు, అన్ని రంగాలు ముందు ఉంటేనే సమాజం ముందుకు పోతుంది అని తెలిపారు, చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడడం యువత అదృష్టం అని, బాబు ఎప్పుడు యువత భవిష్యత్తు గురించే ఆలోచిస్తారని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో గుంటూరు, కృష్ణ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కే ఎస్ లక్ష్మణరావు , సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్, యూటీఎఫ్ పల్నాడు జిల్లా కార్యదర్శి తిరుమల




స్వామి, డివై వై ఎఫ్ జిల్లా కార్యదర్శి ఆంజనేయరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కోటా సాయి కుమార్ తదితరులుపాల్గొన్నారు.

## జగన్ మోహా రెడ్డి ధర్నాకు కాంగ్రెస్ పార్టీ ఎందుకు మద్దతివ్వాలి?

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయ, ఆర్థిక లబ్ధి పొంది, అభివృద్ధి చెంది ప్రతిగా మేలు చేయకపోగా రాజకీయంగా దెబ్బతీసినందుకు జగన్మోహన్ రెడ్డికి, వైకాపా ధర్నాకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వాలా? అని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ యం. రాధాకృష్ణ ప్రశ్నించారు. యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఢిల్లీలో చేసిన ధర్నాకు మద్దతు ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీని విమర్శించే ముందు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా ఇండియా కూటమిలోని పార్టీలు వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ధర్నాకు మద్దతు ఇచ్చినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఎటువంటి అభ్యంతరం చెప్పకుండా, వారిని నిరోదించకుండా రాజధర్మం పాటించిన విషయం జగన్మోహన్ రెడ్డి గ్రహించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి విధానపరమైన రాజకీయ శత్రువు అయిన మతోన్మాద భారతీయ జనతా పార్టీతో గత ఐదు సంవత్సరాల నుంచి అంట కాగుతూ, అవకాశం దొరికిన ప్రతి సందర్భంలో కాంగ్రెస్ పార్టీని గాంధీ నెహ్రూ కుటుంబాన్ని తూర్పారబట్టినందుకు మద్దతు ఇవ్వాలా? కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకగా నిలిచే ముస్లిం మైనారిటీల మనోభావాలకు వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్.ఆర్.సి సిఏఏ,ఎన్.పి.ఆర్ చట్టాలకు మద్దతునిచ్చి నందుకు కాంగ్రెస్ పార్టీ సంఘీభావం తెలియజేయాలా? లౌకిక వాద భావాలకు పుట్టినిల్లు అయిన కాంగ్రెస్ పార్టీ మణిపూర్లో క్రైస్తవుల మీద, ప్రార్థనా మందిరాల మీద జరిగిన దాడి లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోగా, వేలాది మంది నిరాశ్రయులై, కోట్లాది రూపాయల ఆస్తులు కోల్పోయి శిబిరాల్లో తలదాచుకుంటున్న అమానవీయ చర్యలకు వ్యతిరేకంగా పోరాడుతుంటే భాజపా నాయకులకు బాధ కలిగించ కూడదని మౌనం వహించి నందుకు సంఘీభావం తెలియజేయాలా? అని ప్రశ్నించారు. అన్నదాతలకు వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ వ్యవసాయ రంగ వ్యతిరేక చట్టాలను ప్రవేశపెడితే అన్నదాతలకు వ్యతిరేకంగా నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని బలపరిచినందుకు జగన్ రెడ్డి దీక్షకు



మద్దతు ఇవ్వాలా? రాహుల్ గాంధీ గారి మీద అనర్హత వేటు వేసి నివాస గృహం ఖాళీ చేయించిన సమయంలో మౌనం వహించడమే కాక మోడీ ప్రభుత్వానికి అండగా నిలిచినందుకు జగన్‌కు మద్దతు పలకాలా? అని అన్నారు. సోనియా గాంధీ రాహుల్ గాంధీ మీద అక్రమ కేసులు బనాయించి విచారణ జరుపుతున్న సమయంలో దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తినప్పటికీ జగన్ మోహన్ రెడ్డి ఒక్క మాట కూడా మాట్లాడకుండా భాజపా విధానాలను పూర్తిగా సమర్థించినందుకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వాలా ?అనేది వివరంగా తెలియచేయాలని డిమాండ్ చేశారు... మంచి పరిపాలన అందిస్తారని నమ్మకంతో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి ఓట్లు వేస్తే ఈనాడు రాష్ట్రాన్ని అశాంతి, అల్లర్లకు నిలయంగా మార్చడం సమంజసం కాదని సుదీర్ఘ పాలనానుభవం గల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అల్లర్లకు అరాచకాలకు కారకులైన వారు ఎవరైనప్పటికీ,ఏ పార్టీకి చెందిన వారైనప్పటికీ కఠిన చర్యలు తీసుకుని రాష్ట్రంలో శాంతిభద్రతలు పరిరక్షించాలని రాధాకృష్ణ డిమాండ్ చేశారు.

# యువతరానికి ప్రేరణ అబ్దుల్ కలాం







- **వైయస్సార్సీపి కార్యాలయంలో నివాళులర్పించిన నిమ్మకాయల**
- **ఏపీజే అబ్దుల్ కలాం నివాళి అర్పించిన, సంస్థలు, ప్రజాసంఘాలు**

**సత్తెనపల్లి, మేజర్‌న్యూస్ :** అబ్దుల్ కలాం గొప్ప ఆలోచనలు దేశంలో మిలియన్ల మందికి స్ఫూర్తినిచ్చాయని, యువతరానికి మార్గదర్శకుడుగా, ప్రేరణగా నిలిచారని వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి ,గుంటూరు ఏఎంసి కమిటీ మాజీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ అన్నారు. శనివారం మిస్సైల్ మాన్ , అణు శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 9వ వర్ధంతి కార్యక్రమం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి నిమ్మకాయల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, వారిని సద్వినియోగం చేసుకుంటే సమాజంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చని నిరూపించారని వివరించారు. కలాం స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి, మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు , జిల్లా గ్రంథాలయాల సంస్థ పూర్వ చైర్మన్ చిట్టా విజయ భాస్కర్ రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ లు షేక్ నాగూర్ మీరాన్ , పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు నాగూర్ భాష ,మార్కెట్ యార్డ్ పూర్వ వైస్ చైర్మన్ జలీల్ ఖాన్, వైయస్సార్సీపీ అనుబంధ సంఘాల బాధ్యులు , కౌన్సిలర్లు, నాయకులు తదితరులు.

**స్వామి వివేకానంద చైతన్య భారతి ఆధ్వర్యంలో...**

స్వామి వివేకానంద చైతన్య భారతి అధ్యక్షులు డా. శ్రీధర్ కలాం విగ్రహానికి పూలమాలార్పణ చేసి, మాట్లాడుతూ రాష్ట్రపతిగా ఉన్న సమయంలో నిరాడంబరమైన వారి జీవితములోని విశేషములను వివరించారు. విశ్రాంత ఉపాధ్యాయులు, సభ్యులు శాస్త్రి, సంస్థ ఉపాధ్యక్షులు పుట్టి సాంబశివరావు తదితరులు ప్రసంగించారు. సంస్థ గౌరవ అధ్యక్షులు కొల్లిపర కాశీవిశ్వనాథంగారి వందన సమర్పణతో ముగిసిన ఈ కార్యక్రమములో సంస్థ సభ్యులు చలువాది సత్యనారాయణ, తొమ్మంద్రు సత్యనారాయణ, దేవరశెట్టి రవికుమార్, రత్తయ్య, అన్నం మురళీ, అన్నం కృష్ణ, వెంకట నారాయణ, మరియు యోగాసాధకులు శ్రీయుతులు లక్ష్మయ్య, సునీల్, రంగారావు, భాను, ప్రభుదాస్, నగరసంకీర్తన సభ్యులు రమణ, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

**అబ్దుల్ కలాంకు నివాళులర్పించిన పల్నాడు డివిఎంసి కమిటీ..**

ఏపీజే అబ్దుల్ కలాం 9వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహమునకు డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గార్లపాటి దాసు జిల్లా అధ్యక్షులు పెద్దింటి పౌలేష్ మాట్లాడుతూ భారతదేశానికి 11 వ రాష్ట్రపతిగాను భారతదేశానికి ఎనలేని సేవలు చేసిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను కొనసాగిస్తామన్నారు. నివాళులు అర్పించిన వారు పల్నాడు జిల్లా యాసారపు బాబు , సత్తెనపల్లి డివిజన్ డివిఎంసి సభ్యులు వేల్పుల అఖిల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ షరీఫ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## పేద మహిళలకు చీరలు పంపిణీ



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలోని పేద మహిళలకు అమ్మ చేయూత చారిటబుల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాపనపల్లి మధు, జ్యోతి గార్ల వివాహ వార్షికోత్సవ సందర్భంగా శనివారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ యువత సేవా గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. ఇప్పటికే మా సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో మంచి ఆదర్శవంతమైన కార్యక్రమాలు నిర్వహించా మన్నారు. మునుముందు దాతల సహాయంతో మరెన్నో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రెసిడెంట్ కుమ్మరి దస్తగిరి. సభ్యులు చింకా అంకమ్మ రావు, పేరుబోయిన ప్రకాష్ రావు, సి. వీర్రాజు యాదవ్ తదితరులు. పాల్గొన్నారు.

## ఎంపీడీవో మల్లేశ్వరి, సర్పంచ్ రాజు ఆధ్వర్యంలో ర్యాలీ



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** రోడ్లమీద చెత్త వెయ్యకు పర్యావరణం పాడు చేయకు అనే నినాదంతో నినాదాలు చేస్తూ పెదకూర పాడు పురవీధులలో పారిశుద్ధ్య సిబ్బందితో పెదకూరపాడు మండలం ఎంపీడీవో మల్లేశ్వరి పెదకూరపాడు సర్పంచ్ గుడిపూడి రాజు ఆధ్వర్యంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పారిశుద్ధ్యం పరిశుభ్రతపై పారిశుద్ధ్య కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించి కండువాలతో పారిశుద్ధ కార్మికులను ఎంపీడీవో సర్పంచ్ రాజు సన్మానించారు. ఈ ర్యాలీలో పరిశుద్ధ కార్మికులు , పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డికి సన్మానం



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం సీనియర్ నాయకుడు గౌరు వెంకట రెడ్డిని ప్రవాసాంధ్రులు మాగులూరి భాను ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. 2024 ఎన్నికల్లో రాయలసీమ ఫ్యాక్షన్ ప్రాంతం పాణ్యం నియోజకవర్గంలో 42,000 ఓట్ల ఆధిక్యంతో గెలిచిన వారి సతీమణి గౌరు చరిత రెడ్డి . ఫ్యాక్షన్, వర్గపోరు ఉన్న నియోజకవర్గంలో పార్టీని, కార్యకర్తలను కాపాడుకుంటూ నాయకత్వం వహిస్తున్న వారిని ఎన్నారై తెలుగుదేశం విభాగం అమెరికా రాజధాని ప్రాంతాలలో సన్మానించటం జరిగింది. వారితో రాజకీయాలు, రాయలసీమ సంస్కృతి, ప్రజాస్వామ్యం, వెనుక బాటుతనం, ఆధిపత్యపోరు తదితర అంశాలపై చర్చించారు. గౌరు వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రవాస భారతీయులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రగతి కోసం, తమ ప్రాంతాల అభివృద్ధికోసం అండగా నిలవాలని ఆయన పిలుపు నిచ్చారు.

## శాసన సభాపతిగా అయ్యన్నపాత్రుడు ఎంపిక హర్షనీయం



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా (శాసన సభాపతి) చింతకాయల అయ్యన్నపాత్రుడుని నియమించడం హర్షనీయమని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమని పెద్దకూరపాడు తెదేపా సీనియర్ నాయకులు జి డి సి సి మాజీ డైరెక్టర్ నెలకుదురు బుజ్జి పేర్కొన్నారు. శనివారం సభాపతిని గుంటూరు, పల్నాడు జిల్లాల తెలుగుదేశం పార్టీ నాయకులు పెదకూరపాడు నియోజకవర్గం పెదకూర పాడు గ్రామానికి చెందిన నెలకుదిటి వీర వెంకట వరప్రసాద్ (బుజ్జి) , మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు వెన్నా సాంబశివరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలియజేశారు.

## ఏఎంసీ మాజీ చైర్మన్ పెండెం బాబూరావుకు పితృవియోగం



**సత్తెనపల్లి రూరల్ , మేజర్ న్యూస్ :** శాతవాహన స్పిన్నింగ్ మిల్ మాజీ డ్రైవర్ , సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పెండెం బాబురావు తండ్రి పెండెం చెన్నయ్య ఆకస్మికంగా మృతి చెందారు. స్థానిక నాయకులు ద్వారా సమాచారం తెలుసుకున్న వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి , గుంటూరు ఏఎంసి కమిటీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ చెన్నయ్య మృద్దేహాని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. వారిని పరామర్శించి సానుభూతి తెలిపారు. నిమ్మకాయలతో పాటు పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్ వార్డు నాయకులకు గుజ్జర్లపూడి సతీష్ ,పలువురు కౌన్సిలర్లు,, వైయస్సార్ సిపి అనుబంధ సంఘాల బాధ్యులు, తదితరులున్నారు

## డయేరియా బాధితుల కుటుంబాలు పరామర్శ డీఎంహెచ్‌వో డాక్టర్ రవి



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం గ్రామ పంచాయతీలోని ప్రభుత్వ వైద్యశాల పరిసర ప్రాంతాల్లో ఉన్న డయేరియా బాధిత కుటుంబాలను జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి శనివారం సందర్శించారు. మాచవరం ప్రభుత్వ వైద్యశాలలో సీజనల్ వ్యాధులలో జ్వరం, విరేచనాలతో ఇబ్బంది పడుతున్న వారు ప్రభుత్వ వైద్యశాలందు చికిత్స పొందుతున్నారు. డయేరియా బాధితులు వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొనే పరామర్శించడానికి ఆయన రావడం జరిగింది. పరిసరాల పరిశుభ్రత గురించి, ఆరోగ్య సిబ్బందితోపాటు, పంచాయతీరాజ్, ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాల వైద్యులు , సిబ్బందితో పరిసరాలను పరిశీలించి, ప్రజలకు సూచనలు సలహాలు తెలియజేశారు. ప్రస్తుతం వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రభుత్వ వైద్య సిబ్బంది ప్రజలకి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి సూచనలు సలహాలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాచవరం ప్రభుత్వ వైద్యశాల వైద్యులు డాక్టర్ ప్రసాద్ రావు మాట్లాడుతూ తమ ప్రభుత్వ వైద్యశాల ఏఎన్ఎం ఆశా కార్యకర్తలతో డయేరియా సీజన వ్యాధులపై సర్వే నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. సూపర్వైజర్లు పర్యవేక్షణ చేయమని తాను కూడా గ్రామాలను సందర్శించడం జరుగుతుందని జిల్లా అధికారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, ఈవో ఆర్ డి డి .వెంగళరావు, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరావు, గౌస్య బేగం, వైద్యశాల సూపర్వైజర్లు సంధ్య కుమారి, శ్రీనివాస్, జానీ భాష, సుకుమార్, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్‌ను కలిసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** గుంటూరు పట్టణంలోని మాజీమంత్రి ఆలపాటి రాజా నివాసంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన పాత్రుడు. మాజీ మంత్రి చిలకలూరిపేట ఎంఎల్ఏ ప్రత్తిపాటి పుల్లారావులు కలవటం జరిగింది. ఈ సందర్భంగా ఆలపాటి రాజా ఇరువురిని శాలువతో సత్కరించటం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ అయ్యన్నపాత్రుడు అంటే సీనియర్ నాయకులు శాసనసభ స్పీకర్గా ఉండటం మన రాష్ట్ర అదృష్టఅన్నారు. సీనియర్ నాయకులు ఆలపాటి రాజా పార్టీకి ఎంతో సేవ చేశారని ఆయనతో మా చెలిమి ఎప్పుడు ఇలానే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 75 త్యాళ్ళూరు హైస్కూల్ అభివృద్ధికి "విభ" ఫౌండేషన్ విరాళం



**పెదకూరపాడు, మేజర్ న్యూస్:** పెదకూరపాడు మండలం 75 త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఆ పాఠశాల పూర్వ విద్యార్థి మరియు "విభ" ఫౌండేషన్ అధినేత బి.నరసింహ రావు, రూ.25116 విరాళంను పాఠశాలలో జరుగుతున్న ఐరన్ మెస్ గ్రిల్లింగ్ నిమిత్తం శనివారం హెచ్.ఎంకు అందజేశారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి తమ ఫౌండేషన్ సహకారం ఉంటుందని నరసింహ రావు అన్నారు. పాఠశాల అభివృద్ధికి విభ" ఫౌండేషన్ సహకారం అభినందనీయమని, పాఠశాలలో అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కె.వి.సుబ్బారావు,పిసి చైర్మన్ జీ.శ్రీనివాసరెడ్డి,పూర్వ విద్యార్థులు గణేష్, బి.తిరుపతయ్య,రాంబాబు, నాగరాజు, జయరాజు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. దాతకు పాఠశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలియజేశారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : ఎంపీడీవో



**ఈపూరు, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎంపీడీవో ఏవి రంగనాయకులు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జాతీయ విద్యా విధానం నాలుగవ వార్షికోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శిక్షా సప్తాహ్ లో భాగంగా శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని అధికారులు నాయకులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకుడురాపర్ల మురళి,ఎస్సై మహమ్మద్ ఫిరోజ్ ఖాన్,హెడ్ మాస్టర్ రామకృష్ణారెడ్డి,ఏపీవో లక్ష్మణ్,ఉపాధ్యాయలు, టీడీపీ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆస్టర్ రమేష్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**తుళ్లూరు మేజర్ న్యూస్** ఆస్టర్ రమేష్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిం చినట్లు జొన్నలగడ్డ శంక ర్రావు తెలిపారు మండల కేంద్రం తుళ్లూరులోని ఎస్ జి టి మరియు జె వి బి డిగ్రీ కళాశాల నందు ఈ ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు గుండె వైద్య నిపుణులు ,కిడ్నీ లివర్, గ్యాస్, గర్భకోశ వ్యాధులు, ఎముకలు కీళ్లు, తదితర విభాగాలకు చెందిన డాక్టర్లు ఈ వైద్య శిబిరంలో పాల్గొని రోగులకు పరీక్షలు నిర్వహిస్తారని మండలంలోని ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## త్వరలో నూరు వసంతాలు పూర్తి తీసుకోబోతున్న క్రీస్తు దేవాలయం.



**తెనాలి మేజర్ న్యూస్:** తెనాలి పట్టణంలో బోసు రోడ్డులో గల క్రీస్తు దేవాలయం , పట్టణంలో గల అన్ని క్రీస్తు దేవాలయాల్లో అతి పురాతనమైనది. టౌన్ చర్చి గా పిలువబడే ఈ క్రీస్తు దేవాలయం 1925వ సంవత్సరంలో నిర్మించడం జరిగింది. వచ్చే సంవత్సరానికి అనగా 2025 వ సంవత్సరానికి ఈ దేవాలయం నిర్మించి , 100 సంవత్సరములు అవుతుంది. ఈ సందర్భంగా క్రీస్తు దేవాలయానికి శతోత్సవాలు జరుప దలిచామని, ఇప్పటికే ఈ టౌన్ చర్చిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, నిర్వాహకులు తెలియజేశారు. ఇప్పటికే 75 లక్షలతో టౌన్ చర్చని ఆధునికరించడంతోపాటుగా సండే స్కూల్, మీటింగ్ హాల్ ,స్త్రీల సమాజం ,నిర్మించడం జరిగిందని ,ఇంకా చర్చికి రెండు వైపులా రూఫ్ ని నిర్మించడంతోపాటుగా ఫ్లోరింగ్ మెయిన్ గేట్లను నూతనంగా అమర్చడం జరిగిందని, ఈ అభివృద్ధి పనులన్నీ రాబోయే నూతన సంవత్సరం 2025లో జరగబోయే క్రీస్తు దేవాలయ శతవసంతం నాటికి, పూర్తవుతాయని కమిటీ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలియజేశారు. దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులుగాబి టిఆర్ఎస్ పాస్టర్ దేవరపల్లి ఏసురత్నం, ఆడిషన్ పాస్టర్ ఇమ్మర్తి లెనిన్ బాబు, అడహక్ కమిటీ సభ్యులు బీ అయినంపూడి దేవిడ్ రాజు( కో సిగ్నేచర్), గురువింద పల్లి కామయ్య, చల్లపల్లి ఫ్రాన్సిస్ జీవితార్, బడుగు బుజ్జిబాబు, సుదర్శనం జాన్ మోహన్, గళ్ళ దేవదానం, కారుమంచి చంద్రకుమార్, గారపాటి శ్యాంప్రకాశరావు, కన్వీనర్ గా గౌరవనీయులు పిల్లి విద్యాసాగర్‌లు వ్యవహరించ నున్నారు.

## తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**గుంటూరు మేజర్ న్యూస్:** తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం గుంటూరు రీజినల్ కార్యదర్శి నార్నె శివ రామకృష్ణ అధ్యక్షతన సంగడి గుంట లోని విద్యుత్ భవన్ లో జరిగిన తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం సర్కిల్ ఆఫీస్ యూనిట్ కు సంబంధించి నూతన కార్యవర్గంను సంఘ సభ్యుల ఆధ్వర్యంలో సర్కిల్ ఆఫీస్ యూనిట్ ఆద్యక్షుడు గా కొత్తపల్లి ఉమామహేశ్వరరావు, సెక్రటరీ గా రాయపాటి సీతారామయ్య ను సంఘం సభ్యులు ఏకిగ్రీవముగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భముగా రిజినల్ సెక్రటరీ ప్రసాద్ నూతనము ఎన్నిక కాబడిన అధ్యక్ష, కార్యదర్శి లను అభినందించి సంఘం యొక్క నియమాలను, ప్రత్యేకతలను వారికి తెలియజేశారు ఈ కార్యక్రమం లో గౌస్, అనిత, సాయి వెంకటకృష్ణారావు మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు

## ప్రపంచ మేధావి ఏపీజే అబ్దుల్ కలాం: ఆలపాటి రాజా.



**తెనాలి మేజర్ న్యూస్:** భారతదేశ రక్షణ రంగాన్ని అగ్ర పదంలో నడిపిన మహోన్నత వ్యక్తి, రాష్ట్రపతి పదవికి వన్నెతెచ్చిన మహనీయుడు భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం అని, మాజీ మంత్రి ,తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం ఇన్చార్జి, ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. మాజీ రాష్ట్రపతి ,డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 9వ వర్ధంతి సందర్భంగా , పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆలపాటి రాజా మాట్లాడుతూ ,పేద కుటుంబంలో జన్మించిన కలాం, పేపర్ బాయ్ గా జీవితాన్ని ప్రారంభించి, తన స్వశక్తితో ఎదిగి, అను శాస్త్రవేత్తగా, మేధావిగా, ఎదిగారు. భారతదేశ రాష్ట్రపతిగా ఆ పదవికి వన్నెతెచ్చిన మహనీయుడు భారతరత్న ,డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులైన ,కుద్దూస్, జొన్నాదుల మహేష్, కుదరవల్లి శ్రీనివాసరావు, మునగ నరసింహారావు, ప్రముఖ న్యాయవాది శ్రీరాం సుభాష్ బాబు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.






# ప్రపంచం గర్వించే మేధావి ఏపీజే అబ్దుల్ కలాం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ప్రపంచం గర్వించే మేధావి ఏపీజే అబ్దుల్ కలాం అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. శనివారం కలాం వర్ధంతి సందర్భంగా గుజ్జనగుండ్ల పార్కు మరియు పట్టాభిపురం మెయిన్ రోడ్డులోని జూట్ మిల్లు మసీద్ ఎదురు గల అబ్దుల్ కలాం విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుజ్జనగుండ్ల పార్కులో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమానికి గళ్ళా మాధవి ముఖ్య అతిధిగా హాజరయ్యి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అబ్దుల్ కలాం జీవిత చరిత్రను వివరిస్తూ.. వారు రూపొందించిన కరపత్రాన్ని గళ్ళా మాధవి ఆవిష్కరించారు.ఈ సందర్భముగా వాకర్స్ అసోసియేషన్ పేరును నేటి నుండి అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ గా మారుస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి కలాం స్వశక్తితో ఎదిగి అణు శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా సేవలు అందించి దేశానికి కీర్తి ప్రతిష్ఠలు పెంచారన్నారు. పేపర్ బాయ్‌గా జీవితాన్ని ప్రారంభించి... దేశంలోనే అత్యున్నత శాస్త్రవేత్తగా ఎదిగిన అబ్దుల్ కలామ్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. స్పేస్ టెక్నాలజీలో కానీ, అణుబాంబు టెక్నాలజీలో భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మంచి మనిషి కలామ్ అని కొనియాడరు.పదవీవిరమణ చేసిన తరువాత కూడా అబ్దుల్ కలామ్ సేవలు దేశానికి అవసరమని గుర్తించి రాష్ట్రపతిని చేయడంలో చంద్రబాబు కీలక పాత్ర పోషించారని తెలిపారు. భారతదేశంలో ఎంత మంది రాష్ట్రపతులు వచ్చినా అబ్దుల్ కలామ్ లాంటి రాష్ట్రపతి ఇప్పటివరకూ రాలేదని... భవిష్యత్తులో రారని గళ్ళా మాధవి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానం శ్రీనివాస్, ఈరంటి వర ప్రసాద్,రుస్తుం బాబు, సింగంశెట్టి వీరయ్య, నజీర్,ముక్కాముల అప్పారావు, గుర్రాల శంకర్,మన్నవ కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని పునరుద్ధ రించాలి




**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్:** బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో మంగళగిరి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.ఈ రిలే నిరాహార దీక్షలు నిర్వాహకులు, మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది గుర్రం రామారావు మీడియాతో మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 256 స్కూల్స్ నందు 50 వేలమంది ఎస్సీ ఎస్టీ విద్యార్థులు చదువుకుంటున్నారని ఈ పథకాన్ని గత వైసిపి ప్రభుత్వం రద్దు చేసింది అన్నారు. ఈ పథకం రద్దు వలన పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యారని రామారావు ఆవేదన వ్యక్తం చేశారు.ఇది ఇలా ఉండగా ఈ పథకాన్ని పునరుద్ధరించాలని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లగా దీని కొనసాగించాలని చెప్పడం జరిగిందని రామారావు తెలిపారు. ఇప్పటికే స్కూల్స్ నందు అడ్మిషన్ జరిగి తరగతుల నిర్వహిస్తున్నారని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని పునరుద్ధరించి విద్యా సంవత్సరం నష్టపోకుండా తక్షణమే పరిపాలన నిర్ణయం తీసుకొని విద్యార్థులకు అడ్మిషన్ కల్పించాలని గుర్రం రామారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గత వైసిపి ప్రభుత్వం రద్దు చేసిన ఈ పథకాన్ని అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వంలోని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అన్నారు.ఇప్పటికే ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండు మాసాలకు కావస్తుందని పేదలకు విద్యను దూరం చేయొద్దని తక్షణమే పథకాన్ని పునర్దించాలని రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రిలే నిరాహార దీక్షలో గుర్రం రామారావు, జి ప్రకాష్,కే కౌషిక్ లు కూర్చున్నారు.ఈ రిలే నిరాహార దీక్షలకు పట్టణ అధ్యక్షులు గాలి జాన్, బడుగు బలహీన సామాజిక వర్గాల సంక్షేమ సేవ రాష్ట్ర అధ్యక్షులు కంతేటి యలమందారావు , జి విజయ్ కుమార్ , జి అనూష, జి రత్నకుమారి , కే కుమారి బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు చంద్రచెర్ల హరి, సామాజిక న్యాయవేదిక రాష్ట్ర కో కన్వీనర్ ఎస్ కుళ్ళాయప్ప , తదితరులు మద్దతు తెలియజేశారు.

## అందరూ రక్తదానం చేయాలి: విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య



**గుంటూరు, మేజర్ న్యూస్ :** రక్తదానం ప్రాణదానంతో సమానమాని, విద్యార్థులు అందరూ రక్తదానానికి పూనుకోవాలని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య పిలుపునిచ్చారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శనివారం విద్యార్థులు రక్తదానం చేశారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని ఎన్ఎస్ఎస్ విభాగం వారు జీజీహెచ్ గుంటూరు, నీడ్స్ బ్లడ్ బ్యాంక్, లైఫ్ షేర్, తలసేమీయా నీడ్స్ బ్లడ్ బ్యాంక్‌ల సంయుక్త ఆధ్వర్యంలో యూనివర్సిటీలో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి రెండు సెకన్లకు ఎక్కడో ఓ చోట ఎవరో ఒకరికి రక్తం అవసరం అవుతూనే ఉన్నదని తెలిపారు. విద్యార్థులు తాము రక్తదానం చేయడంతోపాటు మిత్రులను కూడా ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని కోరారు. రక్తదానం చేశాక శరీరం తాను కోల్పోయిన రక్తాన్ని 48 గంటల్లోగా తిరిగి భర్తీ చేసుకుంటుందని వెల్లడించారు. రక్తాన్ని కృత్రిమంగా తయారుచేయలేమని, ఎవరైనా దానం చేస్తేనే లభిస్తుందని వెల్లడించారు. ప్రమాదాల సమయంలో బాధితులకు రక్తం అవసరం ఎంతో ఉంటుందని చెప్పారు. రక్తదానం వల్ల నేడు ఎంతో మందిని వైద్యులు బతికించగలుగుతున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ, విజ్ఞాన్స్ లారా, విజ్ఞాన్స్ ఫార్మసీ కాలేజికి చెందిన 400 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేసారు. అంతేకాకుండా తెనాలి చెంచుపేటలోని యేల్చూరి అమ్మ చారిటబుల్ ట్రస్ట్‌కు, కోయవారిపాలెం వృద్ధాశ్రమానికి, గాంధీ ఆశ్రమానికి, రెండు బ్లైండ్ స్కూల్స్ ( షిరిడి సాయి బ్లైండ్ స్కూల్, కళాభారతి బ్లైండ్ స్కూల్), చిన్నపిల్లల ఆశ్రమానికి నిత్యవసర సరుకులు, దుప్పట్లు, చీరలు అందజేసారు. వేజండ్ల, జాగర్లమూడి, అంగళకుదురు, నారాకోడూరు ప్రభుత్వ స్కూల్స్‌లో విద్యార్థులకు కాంపిటీషన్స్ నిర్వహించి బహుమతులు అందజేసారు. వీరనాయకునిపాలెంలో మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. నేడు వడ్లమూడిలో కంటి చెకప్ క్యాంప్‌ను నిర్వహించనున్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఎన్‌స్‌స్ విద్యార్థులు, పాల్గొన్నారు.